RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు        చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 139 పేజీలు: 08 సోమవారం03నవంబర్2025

# ఫేక్ సర్వేలు నమ్మవద్దు....



ప్రజా గొంతుక డెస్క్ ఫేక్ సర్వేలను ప్రజలు నమ్మొద్దన్నారు సీఎం రేవంత్ రెడ్డి.క్షేత్రస్థాయిలో మనమే బలంగా ఉన్నామని అయినా నేతలు నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. ఎవరి డివిజన్ పై వారు దృష్టి పెట్టాలని అన్నారు. ఇవాళ మంత్రులు, జూబ్లీహిల్స్ బైపోల్ ఇన్ చార్జిలతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. జూబ్లీహిల్స్ లోని సీఎం క్యాంపు కార్యాలయంలో లంచ్ మీట్ ఏర్పాటు చేశారు. అనంతరం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సమీక్ష నిర్వహించారు. జూబ్లీహిల్స్ ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ సెగ్మెంట్ లో కేకే సంస్థ నిర్వహించిన సర్వే రాజకీయ వర్గాల్లో భిన్నమైన వాదనలు వినిపిస్తున్నాయి. ఇదంతా బీఆర్ఎస్ కల్పిత సర్వే అని కాంగ్రెస్ కొట్టిపారేస్తుంటే ప్రజల్లో ఉన్న అభిప్రాయాలనే ఈ సర్వే సంస్థ వెల్లడించిందని బీఆర్ఎస్ వాదిస్తోంది. ఈ నేపథ్యంలో వస్తున్న సర్వేలన్నీ ఫేక్ అని వాటిని విస్వసించకుండా ప్రజాక్షేత్రంలో పని చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు.

## పేదలకు ఒక న్యాయం.. పెద్దలకు మరో న్యాయమా..?

ప్రజా గొంతుక డెస్క్ పేదలకు ఒక న్యాయం.. పెద్దలకు మరో న్యాయమా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. యూపీలో బుల్డోజర్‌ను అడ్డుకుంటానన్న రాహుల్.. తెలంగాణలో పేదల ఇళ్లు కూలుస్తుంటే ఎందుకు మాట్లాడరన్నారు. భట్టి విక్రమార్క చెప్పిన బిల్డర్లపై ఇప్పటి వరకు చర్యలు లేవంటూ కేటీఆర్ విమర్శించారు. పదేళ్లు అధికారంలో ఉండి పేదలకు న్యాయమే చేశాం.. తాము ఎవరికీ అన్యాయం చేయలేదంటూ కేటీఆర్ పేర్కొన్నారు. హైడ్రా బాధితులకు అండగా ఉంటామని హామీఇచ్చారు.బాధితులకు సమయం ఇస్తే కోర్టుకు వెళతారన్న హైడ్రా కమిషనర్ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు కేటీఆర్. న్యాయం కోసం కోర్టుకు వెళ్లే అవకాశం కూడా ప్రజాస్వామ్యంలో బాధితులకు లేదా ? అని ప్రశ్నించారు.






## మత్స్యకారులతో సందడి చేసిన రాహుల్

ప్రజా గొంతుక డెస్క్ రాహుల్ గాంధీ మత్స్యకారులతో కలిసి చెరువులోకి దూకారు. సాంప్రదాయ చేపల వేట ప్రక్రియలో స్థానిక మత్స్యకారులతో కలిసి ఆయన చేపలను వేటాడారు. వీఐపీ చీఫ్ ముఖేష్ సాహ్నీ, కాంగ్రెస్ నాయకుడు కన్హయ్య కుమార్, తదితరులు కూడా చేపలు పట్టారు. దీనిని చూసి అక్కడున్న వారందరూ ఆశ్చర్యపోయారు. రాహుల్ గాంధీ చెరువులోకి దిగి, వల వేసి, చేపలు పట్టడాన్ని ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి చూశారు



## అర్బన్ నక్సలైట్లకు నిద్ర కరువైంది

ప్రజా గొంతుక డెస్క్ మావోయిస్టుల కథ ముగియడంతో సిటీల్లో ఉన్న అర్బన్ నక్సలైట్లకు నిద్ర కరువైందని ప్రధాని మోడీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టుల హింస నుంచి దేశం త్వరలోనే విముక్తి పొందే రోజు త్వరలోనే రానుందని అన్నారు.



## దమ్ముంటే సన్న బియ్యం పథకం ఆపండి...

ప్రజా గొంతుక డెస్క్ సన్నబియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదని.. సీఎంకు దమ్ముంటే ఆ పథకం ఆపి చూపియమనండి అనికేంద్రమంత్రి కిషన్ రెడ్డి సవాల్ చేశారు. సన్నబియ్యంపై కేజీకి కేంద్రమే రూ.42 ఇస్తోంది.. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం రూ.15 మాత్రమే అని అని అన్నారు. సన్నబియ్యం పథకం ఎవరిదో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని అమలు చేస్తోందని చెప్పారు. ఓటు వేయకపోతే పథకం ఆపేస్తామని సీఎం రేవంత్ బెదిరింపులకు దిగడంపై బీజేపీ తరపున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్‌లో బీజేపీ గెలుపు ఖాయమని జోస్యం చెప్పారు.



## ఒకటి కాదు 50 కేసులు పెట్టుకోండి

ప్రజా గొంతుక డెస్క్ కాశీబుగ్గ ఆలయ నిర్వాహకుడు హరిముకుంద భావోద్వేగానికి గురయ్యారు.తనపై కేసులు పెడుతున్నారని ఒకటి కాదు 50 కేసులు పెట్టుకోండని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్ని కేసులు పెట్టినా శ్రీనివాసుడు చూసుకుంటాడని అన్నారు. ఆలయం కట్టడానికి ఎవరి అనుమతి అవసరం లేదని వ్యాఖ్యానించాడు.




## రాత్రికి రాత్రే కోటీశ్వరుడు

ప్రజా గొంతుక డెస్క్ ఒక అదృష్టవంతుడిని దీపావళి బంపర్ లాటరీ వరించింది. ఏకంగా రూ.11 కోట్ల జాక్‌పాట్ తగలడంతో ఆ వ్యక్తి రాత్రికి రాత్రే కోటీశ్వరుడు అయ్యాడు.పంజాబ్ ప్రభుత్వం లాటరీ ఫలితాలు ప్రకటించినా, విజేత ఇంకా బయటకు రాకపోవడంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది..లాటరీ నిబంధనల ప్రకారం.. విజేత 25 రోజుల్లోగా తమ టికెట్‌తో వచ్చి నగదును క్లెయిమ్ చేసుకోవాల్సి ఉంటుంది.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం03నవంబర్2025

# మధుమేహం నియంత్రణలో ఉంచుకోవాలి.



లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త.తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరం ప్రారంభం శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 2 : మెదక్ జిల్లా.తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరం ఆదివారం ఉదయం లాంఛనంగా ప్రారంభమైంది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, మధుమేహం మన ఆరోగ్యానికి సైలెంట్ కిల్లర్ లాంటిదే. దానిని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం, నియంత్రణలో ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.సుష్మా హాస్పిటల్ ఆవరణలో ప్రతి రోజు సాధారణ షుగర్ స్క్రీనింగ్ క్యాంప్ కొనసాగుతుండగా, ప్రతి ఆదివారం ప్రత్యేక మేఘా క్యాంప్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ, మధుమేహం అనేది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అధికంగా ఉండే వ్యాధి. ఇది శరీరం తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోవడం లేదా దానిని సరిగా వినియోగించకపోవడం వల్ల ఏర్పడుతుంది,అని వివరించారు.డాక్టర్ ప్రదీప్ సింహ మాట్లాడుతూ, అధిక దాహం, తరచుగా మూత్రవిసర్జన, అకస్మాత్తుగా బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు మధుమేహ సూచనలు కావచ్చు. గ్లూకోజ్ మన కండరాలకు ప్రధాన ఇంధనం అని అన్నారు.లయన్ లేడీ డాక్టర్ సుష్మాదేవి మాట్లాడుతూ, ఇన్సులిన్ హార్మోన్ మనం తీసుకునే ఆహారంలోని గ్లూకోజ్‌ను కణాలలోకి చేర్చడానికి సహాయపడుతుంది. అందువల్ల దాని సక్రమ ఉత్పత్తి అత్యంత కీలకం అన్నారు.లయన్ డాక్టర్ జానకిరామ్ సి.ఆర్ మాట్లాడుతూ, మధుమేహం కనిపించని వ్యాధి అయినా దాని ప్రభావం విస్తారమైనది. మానసిక ప్రశాంతత, వ్యాయామం, సమయపాలన ద్వారా దీనిని నియంత్రించవచ్చు. ఉచిత షుగర్ స్క్రీనింగ్ ద్వారా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్ మహమ్మద్ హమ్మద్, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ తాడూరు కృష్ణా రెడ్డి, లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, డాక్టర్ సింధు, కొక్కొండ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ పీజీ మెడికల్‌లో స్థానికులకు 85 శాతం కేటాయింపు



ప్రభుత్వ నిర్ణయానికి టీపీసీసీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ డా.రాజీవ్ అభినందనలుప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- టీఎస్ పీజీ మెడికల్ అడ్మిషన్లలో స్థానిక విద్యార్థులకు పెద్దఎత్తున లబ్ధి కలిగేలా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మేనేజ్‌మెంట్ కోటా (యం.క్యూ%-%1)లోని సీట్లలో 85 శాతం సీట్లను తెలంగాణ స్థానిక విద్యార్థులకు కేటాయించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాన్ని టీపీసీసీ డాక్టర్ సెల్,మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ డా.రాజీవ్ స్వాగతించారు.ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహకి ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం వల్ల చాలా కాలంగా ఎదురుచూస్తున్న తెలంగాణ మెడికల్ విద్యార్థులకు న్యాయం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని వ్యాఖ్యానించారు.ఈ నిర్ణయం కోసం నిరంతరం కృషి చేసిన మంత్రి దామోదర్ రాజనర్సింహను ప్రశంసిస్తూ, దీనిని వెంటనే అమలు చేయాలని ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పీజీ సీట్ల కోసం పోరాడిన టీ%-%జూడకు, అలాగే ఈ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్న తెలంగాణ విద్యార్థులకు టీపీసీసీ మెడికల్ అండ్ హెల్త్ వింగ్ చైర్మన్ డాక్టర్ రాజీవ్ అభినందనలు తెలిపారు.

# ఎలికట్టలో ఘనంగా అమ్మవారి అభిషేకం



శ్రీ శ్రీ శ్రీ అంబాభవాని మాత దేవాలయంలో భక్తుల సందడిషాద్‌నగర్, నవంబర్ 2 (ప్రజా గొంతుక): షాద్‌నగర్ మండలంలోని ఎలికట్ట గ్రామం లోని శ్రీ శ్రీ శ్రీ అంబాభవాని మాత దేవాలయం వద్ద ప్రతి శు క్రవారం నిర్వహించే సాంప్రదాయ అభిషేక కార్యక్రమం ఈ వారం కూడా భక్తి పరవశంలో జరిగింది.ఈ కార్యక్రమం దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో నిర్వహించగా, కమిటీ సభ్యులు కలిసి అమ్మవారికి పాలు, క్షీరాలు, పంచామృతాలతో మహాభిషేకం చేశారు. ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు బోయినపల్లి ఆంజనేయులు గౌడ్, అమృత సతయ్య, రిపోర్టర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు.భక్తులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సుఖశాంతులు, సమృద్ధి కోసం ప్రార్థనలు చేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసేలా స్థానిక భక్తులు, కమిటీ సభ్యులు సమష్టిగా కృషి చేశారు.

# లబ్ధిదారులకుముఖ్యమంత్రి సహాయనిధి అందజేత.



పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ ఆధ్వర్యంలో,శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 02:మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామానికి చెందిన సంద్ర రాణమ్మ గారికి ముఖ్యమంత్రి సహాయనిధి సీఎం రిలీఫ్ ఫండ్ 58,500 వేల రూపాయల చెక్కుని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాఘవరెడ్డి యువ నాయకులు బుర్ర మురళి గౌడ్ చేతుల మీదగా అందజేయడం జరిగింది ఈ సందర్భంగా మురళి గౌడ్ మాట్లాడుతూ పిల్లుట్ల గ్రామంలో పార్టీలతో సంబంధం లేకుండా ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని ఇకముందు కూడా ఈ ఆపదన్న మన మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ సాయసాకారులతో మన యువ నాయకుడు శంకరన్న గారి నేతృత్వంలో ఎ ఆపద ఉన్న పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తామని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మిడాల దశరథ, పిల్లి శ్రీనివాస్, బొమ్మిడాల శంకర్, పిల్లి మధు, సంద్ర వేణు, నర్సింలు గౌడ్, పెద్దపులి సతీష్, తలారి హనుమంతు, పెద్దపులి రమేష్, మంగలి శ్రీనివాస్, సాలె వెంకటేష్, గుల్లయిగారి రవి, రంగప్ప బాలేష్, మధుసూదన్, మాస్కురి ప్రవీణ్, కనుకుంటా కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హరీష్ రావును పరామర్శించిన బొల్ల స్వామి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 02: మెదక్ జిల్లా. శివంపేట మండలం, గుండ్లపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,బొల్లా స్వామి ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి గారైన సత్యనారాయణ రావు ఇటీవల మరణించిన విషయం అందరికీ తెలిసిందే, బోల్ల స్వామి మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది.



# హరీష్ రావును పరామర్శించిన గుండ్లపల్లి బిఆర్ఎస్ నాయకులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 02:తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు గారి తండ్రి సత్యనారాయణ రావు చనిపోయిన విషయం తెలుసుకొని హరీశ్ రావు గారిని పరామర్శించిన గుండ్ల పల్లి మాజి సర్పంచ్ కిష్టయ్య,శ్రీనివాస్, సిహెచ్ మహేందర్ యాదవ్,సదానందం,మల్లరెడ్డి,ఉప్పునూతుల సత్యనారాయణ,బొల్లా స్వామి,సత్యనారాయణ,శ్రీనివాస్ రెడ్డి,మల్లేష్,లక్ష్మినారీ, మైపాల్ రెడ్డి,మంగలి సత్యనారాయణ,దప్పు నర్సింలు, మత్తడి శేఖర్ రెడ్డి, అగ్రరాపు నర్సింలు ,తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రిన్సిపల్ శైలజ తీరుపై విద్యార్థినిల ఆగ్రహం





"ఇది ఏంది శైలజా మేడం..!" %-% షాద్‌నగర్ గురుకుల విద్యార్థినిల ఆవేదన"మాకు ఈ ప్రిన్సిపల్ వద్దు బాబోయ్" %-% హాస్టల్ విద్యార్థినిల ఆందోళనమెస్ సరుకులు తరలింపు, డబ్బుల వసూలు, వివాహిత విద్యార్థులపై వేధింపుల ఆరోపణలు"వెంటనే సస్పెండ్ చేయాలి లేదా బదిలీ చేయాలి" %-% విద్యార్థినిల డిమాండ్షాద్‌నగర్, నవంబర్ 2 (మన సాక్షి):రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని నాగర్‌కర్నూల్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ కళాశాలలో విద్యార్థినిల ఆందోళన తీవ్రస్థాయికి చేరింది. కళాశాల ప్రిన్సిపల్ శైలజ వ్యవహార శైలిపై విద్యార్థినిలు మండిపడుతూ %-% "ఇది ఏంది శైలజా మేడం..!" అంటూ నినాదాలు చేశారు. విద్యార్థినిలు వెల్లడించిన వివరాలు షాక్‌కు గురిచేశాయి. గతంలో సూర్యాపేట గురుకుల కళాశాలలో అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాల ఆరోపణలు ఎదుర్కొని బదిలీపై ఇక్కడకు వచ్చిన ప్రిన్సిపల్ శైలజ అదే తీరును ఇక్కడ కూడా కొనసాగిస్తోందని ఆరోపించారు.కళాశాల ఆర్ట్స్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని అమోఘ మాట్లాడుతూ %-%ప్రిన్సిపల్ మాకు తల్లిలా ఉండాలి. కానీ ఈమె ప్రవర్తన అహంకారంతో నిండింది. 500 మంది విద్యార్థినిలకు వచ్చే 20 కేజీల మటన్‌లో కొంత భాగం తానే ఉంచుకొని మిగతా భాగాన్ని చాలీచాలని భోజనంగా పెడుతోంది. మెస్ సరుకులు వాహనాల్లో బయటకు తరలిస్తున్నారు," అని ఆరోపించారు.డబ్బుల వసూలు, కట్నం డిమాండ్లు %-% విద్యార్థినిల ఆరోపణలువిద్యార్థినిలు వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రిన్సిపల్ శైలజ తనతోపాటు కొందరు లెక్చరర్ల సహాయంతో విద్యార్థుల వద్దనుండి డబ్బులు వసూలు చేస్తోంది. వివాహిత విద్యార్థినుల వద్ద వారి కట్నంలో సగం తనకు ఇవ్వాలని ఒత్తిడి తెస్తోందని ఆశ్చర్యకరమైన విషయాన్ని బయటపెట్టారు.తాము కూడా దళిత విద్యార్థులేనని, కానీ "దళిత బిడ్డ"గా చెప్పుకునే శైలజ వద్ద మానవత్వం కనిపించడం లేదని విద్యార్థినిలు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వంపై ప్రశ్నలు %-% విద్యార్థుల ఆగ్రహంప్రభుత్వ మార్పు తర్వాత కూడా వసతుల లోపం, నిధుల కొరత, ప్రిన్సిపల్ నిర్లక్ష్య వైఖరి కొనసాగుతూనే ఉందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు నేతలు కూడా కళాశాల వ్యవహార తీరుపై సమీక్ష చేయాల్సిన అవసరముందని విద్యార్థులు కోరుతున్నారు.షాద్‌నగర్‌లో భారీ ఆందోళన %-% రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంప్రిన్సిపల్ శైలజ తీరుతో విసిగిపోయిన వందలాది విద్యార్థినిలు షాద్‌నగర్ పట్టణంలో భారీగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక మహిళా కానిస్టేబుల్ జ్యోత్స్న ఓ విద్యార్థినిపై చేయి చేసుకోవడంతో, ఆగ్రహం వ్యక్తం చేసిన విద్యార్థినిలు ఆమెను ఈడ్చుకుంటూ వచ్చి చితకబాదారు.ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. గురుకుల విద్యా సంస్థల్లో అవినీతి, నిర్లక్ష్యం, హింసాత్మక ప్రవర్తనపై ప్రభుత్వం తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.



# మంత్రి ఉత్తమ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ మెడికల్,హెల్త్ రాష్ట్ర చైర్మన్‌డా.రాజీవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- టీపీసీసీ మెడికల్,హెల్త్ రాష్ట్ర చైర్మన్ డా.రాజీవ్ పౌర సరఫరాలు,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ముప్పారం వాగులో గుర్తు తెలియని మృతదేహం

– వెలికి తీసిన ఎస్సై దిలీప్ కుమార్ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామ పరిధిలోని చెరువులో ఆదివారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. గ్రామస్తులు చెరువులో తేలియాడుతున్న మృతదేహాన్ని గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. ప్రాథమిక దర్యాప్తులో మృతుడు వయసు సుమారు 25 నుండి 30 సంవత్సరాల మధ్యగా ఉండి, చామన ఛాయతో, నీలి రంగు ప్యాంట్, బూడిద రంగు టీషర్ట్ ధరించి ఉన్నట్లు గుర్తించారు.ఇటీవలి రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరదలతో కొట్టుకొని చెరువులో చేరి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి గుర్తింపు ఇంకా తెలియరాలేదు.పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వరంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మృతుడి గురించి సమాచారం తెలిసినవారు ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.



# మణుగూరు పార్టీ కార్యాలయ

## దహనం చేసిన ఘటనపై నాగు నాయక్ ఫైర్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు పార్టీ కార్యాలయం దహనం చేసిన ఘటనపై బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గూండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందన్నారు. 60 లక్షల భారత రాష్ట్ర సమితి కుటుంబమంతా మణుగూరు పార్టీ శ్రేణులకు తోడుగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలన్నారు. త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మణుగూరును సందర్శించి, అదే ప్రాంతంలో పార్టీ కార్యాలయానికి శంకుస్థాపన చేసి నిర్మాణం చేసుకుందామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రౌడీ మూకలకు, వారి అరాచకత్వానికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం నలుమూలలా, గ్రామస్థాయి నుంచి రాష్ట్ర రాజధాని దాకా ప్రతిచోటా రౌడీల రాజ్యం నడుస్తోందని, అరాచకత్వం కొనసాగుతోందని, దీనికి చరమగీతం పాడే రోజు దగ్గర్లో ఉందని బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ ఫైర్ అయ్యారు.





# స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం .

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహారావు తనతోపాటు చదువుకున్న బాల్యమిత్రుడు మృతి చెందడంతో చలించిపోయారు పూర్వ విద్యార్థులు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలను కున్నారు. తల్లాడ మండలం మంగాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ధూపాటి అంకంరాజు కుటుంబానికి ఆదివారం రూ. 30 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. 1989 బ్యాచ్ పూర్వ విద్యార్థులు చేయూత నందించారు. అంకం రాజు కుమార్తె ధూపాటి హిమజ పేరుతో తల్లాడ ఎస్బిఐ బ్యాంకులో రూ.30,000 ఐదు సంవత్సరాలు పాటు ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు దగ్గుల కరుణాకర్ రెడ్డి, గుడిపల్లి నారాయణ, నంబూరు శ్రీనివాసరావు, బండారు జనార్దన్ రావు, కోపెల్లి అప్పారావు, నల్గొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# విప్లవోద్యమ వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్టలేనివి.

–సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజా పంథా) ఖమ్మం జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియాతాడిత పీడిత ప్రజల రాజ్యం కోసం విప్లవ ఉద్యమంలో పనిచేస్తూ బూటకపు ఎన్కౌంటర్లకు, రాజ్య హింసకు, భూస్వామ్య ,పెట్టుబడుదారి వర్గాల శత్రుదాడులకు ప్రాణాలర్పించిన విప్లవోద్యమ వీరుల ప్రాణ త్యాగాలు వెలకట్ట లేనివని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ లాల్మియాఅన్నారు. ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహ రావు




శనివారం తల్లాడ పట్టణంలో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 1 నుండి 7 వరకు విప్లవోద్యమ వీరుల స్మారక వారోత్సవాలను పురస్కరించుకొని "అమరవీరుల సంస్మరణ" కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ8 దశాబ్దాల పార్లమెంటరీ పాలనలో స్వదేశీ పాలకులు దేశంలో కులం, మతం, పేదరికం, నిరుద్యోగాన్ని రూపుమాపి, ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు స్వదేశీ ,విదేశీ కార్పొరేట్ పెట్టుబడిదారి వర్గాలకు మోకరిల్లి దేశ సంపదను అప్పనంగా కట్టబెడుతున్నారని తీవ్రంగా ఆక్షేపించారు.కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం మతోన్మాద ఫాసిజాన్ని పెంచి పోషిస్తూ, ప్రజల్లో కుల,మత విద్వేషాలను రగిలించి, ప్రజల ఐక్యతను, దేశ లౌకిక వ్యవస్థ మనుగడను, ప్రజల ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తున్నదని అన్నారు.ఇటీవల రాష్ట్రంలో కురిసిన మొంథా తుఫాన్ వలన నష్టపోయిన ప్రజలను రైతాంగాన్ని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఇండ్లు కూలిపోయిన పేదలకు పక్క ఇండ్లు నిర్మించాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ప్రజలంతా విప్లవోద్యమ వీరుల స్ఫూర్తితో దోపిడీ, పీడన, కుల,మత, ఆర్థిక అసమానతలు లేని నూతన ప్రజాతంత్ర విప్లవం కోసం జరిగే వర్గ పోరాటాల్లో క్రియాశీలక భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి యు సి ఐ తల్లాడ బ్రాంచ్ కమిటీ అధ్యక్షులు పటాన్ నాగుల మీరా నాగేశ్వరావు రామకృష్ణ వెంకటి కిషోర్ నాగేశ్వరరావు వెంకటేశ్వర్లు సత్యం రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి లో వంగవీటి మోహన రంగా గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

## వంగవీటి, మాజీ ఎమ్మెల్యే సండ్ర

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయం ఎదురుగా, సత్తుపల్లి మున్నూరు కాపు సంఘం మరియు వంగవీటి మోహనరంగా యూత్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా గారి 7 అడుగుల కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో వంగవీటి మోహనరంగా గారి తనయుడు, మాజీ ఎమ్మెల్యే గౌ౹౹ శ్రీ వంగవీటి రాధాకృష్ణ తో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



# అంబేద్కర్ ఆలోచనలు అనుసరించాలి

జగిత్యాల జిల్లా నవంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గ సభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి రవి శంకర్ ఎంబిబిఎస్ డిడిఎం డి ఎఫ్ ఎం పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని ఈ కార్యక్రమం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.అంబేద్కర్ రాజ్యాంగం రాయకుంటే పీడిత వర్గాలు బానిసలుగా మిగిలిపోయేవారని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి రవి శంకర్ మాట్లాడుతూ.భారత సమాజంలో కుల వివక్ష అనే మహమ్మారి భారీ నుంచి నేనున్నా అనే వెలుగు ఈరోజు వరకు కూడా మండే సూర్యునిలా ప్రసారింపచేసిన గొప్ప లౌకిక మానవతావాది అంబేద్కర్ అని కొనియాడారు. పిడిత వర్గాల ఆత్మగౌరవం ఆకాశమంతాఎత్తుకు నిలబెట్టిన గొప్ప మేధావి అని అన్నారు. అగ్రకుల ఆటలో బహుజనులను గొడ్డలికి కామల వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గొడ్డలి కామా అనే బహుజనులను ఆధారం చేసుకొని వేటు అదే బహుజనులపై వేస్తున్న ప్రమాదాన్ని గుర్తించాలని కోరారు. ఆధునిక నవ భారత నిర్మాణం కోసం కలలు కన్నారు. అంబేద్కర్ కలలు కన్నా కులవ్యవస్థ నిర్మూలన కోసం బహుజనులు మహనీయుని ఆశయాలను, ఆలోచనలను నిరంతరం పఠన%శీ% చేసి ఉపాధ్యాయునిల తయారై గొప్ప అంబేద్కర్ వాదులను తయారు చేయాలనీ పిలుపునిచ్చారు. పిడిత వర్గాలకు విముక్తి కోసం అంబేద్కర్ని జ్ఞాన చిహ్నం గా గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తక్కళ్ళ దేవయ్య మట్టిపూలు పత్రిక సంపాదకులు,ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి,పులి గోవర్ధన్ బరిసే కళావేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షులు , కాయితీ శ్రీనివాస్ అధ్యక్షులు జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం,కూర్మాచలం ఉమామహేష్ న్యావవాది,కంటె అంజయ్య ప్రధాన కార్యదర్శి పట్టణ రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమ సంఘం,బొల్లం ప్రభాకర్,దుమాల గంగాధర్, నల్ల విజయ్, దాసండ్ల కమలాకర్, చింతకుంట్ల గంగాధర్, మద్దెల రవి, లక్కం సురేష్,నక్క రవి, సంకె మహేష్,జక్కుల నర్సయ్య, తదితర అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.



# తుఫాన్ బీభత్సం.. కోత దశలోనే పంట నాశనం

బాధిత రైతులను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకుడు నాగు నాయక్ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :- నూతనకల్ మండలంలోని ఉమ్మడి బక్కహేమ్లా తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని బాధ్య తాండకు చెందిన కవులు రైతు కిష్టుకు తుఫాన్ భారీ నష్టం చేసింది. కోత దశలో ఉన్న రెండు ఎకరాల పంట పూర్తిగా నేలమట్టమైపోయి, రైతు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టబడినట్లు తెలుస్తోంది. పంట సాగు కోసం చేసిన విత్తనాలు, ఎరువు, నీటి ఖర్చులు మొత్తం వృథా అయ్యాయని కిష్టు వేదన వ్యక్తం చేశారు. వ్యవసాయమే ఏకైక ఆదారమైన ఈ కుటుంబం ఆర్థికంగా కుదేలైపోయిందని ఆయన పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ నాగు నాయక్ బాధిత రైతుల కుటుంబాన్ని పరామర్శించి, పరిస్థితిని తెలుసుకున్నారు. మండలంలో పలుచోట్ల రైతులు భారీగా నష్టపోయినట్లు ఆయన తెలిపారు."ప్రకృతి వైపరీత్యాలు రైతులను తీవ్రంగా దెబ్బతీశాయి. కోత దశలోనే తుఫానులు రావడంతో రైతులకు ఉన్నట్టుండి పెద్ద నష్టం వాటిల్లింది. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు మద్దతుగా నిలవాలి. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే విచారణ చేసి, ప్రతి ఎకరాకు నిజమైన నష్టాన్ని అంచనా వేసి తక్షణ నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. చిన్న, మధ్య తరగతి రైతులు ప్రభుత్వ సహాయం లేకుంటే జీవనోపాధి ప్రమాదంలో పడుతుందని స్పష్టం చేశారు. బాధిత రైతులకు బీఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని ఆయన తెలిపారు.





# మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుని

## పరామర్శించిన దళిత సేన నాయకులు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)సెప్టెంబర్:02::మద్దూరు(దూల్మిట్ట)న్యూస్::మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు యొక్క తండ్రి సత్యనారాయణ స్వర్గస్తులైన సందర్భంగా, దళిత సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాకి చంద్రబాను, మరియు సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనగందుల మహేష్ కుమార్, హైదరాబాదులో కోకాపేట క్రీమ్స్ విల్లాస్ లోని స్వగృహములో ఉన్న తన్నీరు హరీష్ రావుని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు, వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.





# పేటలో బాధితులను పరామర్శించిన దాసరి మనోహర్ రెడ్డి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని రూపు నారాయణపేట గ్రామానికి చెందిన చిన్నారి గుర్రం అక్షిత ఇటీవల పాము కాటుతో దుర్మరణం చెందిన ఘటన తీవ్ర విషాదాన్ని కలిగించింది. ఈ ఘటన గురించి తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి ఆదివారం గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలిపారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు. బాధిత కుటుంబానికి కొంత ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ఓదెల మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పద్మ, పరశురాం, ఆగయ్య, గణపతి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం03నవంబర్2025

# మహిళలు వ్యాపార రంగాలలో అభివృద్ధి చెందాలి-సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహారావు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా శక్తి కార్యక్రమంలో మహిళలకు సుస్థిర ఆదాయం రావాలి అంటే వ్యాపార ఆదాయ అభివృద్ధి రంగాలలో రాణించాలని అన్ని రంగాల్లో ముందుకు రావాలని దానికి ఏకైక మార్గం వ్యాపారం అని సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గారు మహిళల ఉద్దేశించి ప్రసంగించారు తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామంలో ఏర్పాటు చేసిన ఖరీఫ్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర స్థానాన్ని కల్పించుతుందని మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలు వ్యాపారం చేసుకుని లాభాలు బాటలో పయనించి అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సంకల్పించినారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు వారు తెలియజేశారు రైతులు ఈ సీజన్లో మహిళలు ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు సెంటర్ ను ఉపయోగించుకొని ధాన్యం తీసుకురావడంలో ఎలాంటి జాప్యం లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని రాళ్లు మట్టి గడ్డలు పుల్లలు లాంటి వ్యర్ధాలను తొలగించిన తర్వాత తేమశాతాన్ని సక్రమంగా చూసుకొని స్థానిక ఏఈఓ ద్వారా టోకెన్ తీసుకొని కొనుగోలు సెంటర్లలో అమ్ముకోవాలని సూచించారు రైతులకు గోన సంచులు ఇచ్చే విషయంలో సెంటర్ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు ఇబ్బంది జరగకుండా సివిల్ సప్లై వారి నుండి ఎక్కువ బస్తాలు గన్నీ బ్యాగులను తెప్పించుకొని రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు అలాగే మండల అధికారులందరూ సమన్వయం చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని కోరినారు అనంతరం రంగం బంజర గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళా సమాఖ్య ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక కమిటీ సభ్యులు ప్రారంభోత్సవం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోళ్ళ గంగరాజు గారు వైస్ చైర్మన్ కాప సుధాకర్ గారు మాజీ ఎంపీటీసీ పెద్దలు ప్రభాకర్ గారు దేవరపల్లి శ్రీనివాస్ గారు లచ్చి రెడ్డి గారు రవికుమార్ స్వామి మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు మండల నాయకులు రైతులు మండల ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు,దేశ సైనికులకు ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలి



బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ప్రజా గొంతుక ప్రతినిధి / ఆత్మకూర్ (నవంబర్ 2) :హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలకు మేరకు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ఉప్పుగల్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి భారత సైనికులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పాకిస్తానోడు ముడ్డి మీద తంతే అని మాట్లాడి మన భారత సైన్యాన్ని అవమానించి పాకిస్తాన్ని పొగుడుతూ మన భారత ఆర్మీని అవమానించినందుకు నిరసనగా ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకోవడంతో జాతీయ రహదారిపై బైఠాయించి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ రెడ్డి మీరు కనీసం ఒక్క రోజైనా బార్డర్లో ఉండి చూడండి వారు మన కోసం కుటుంబాలను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా దేశసేవలో నిమగ్నమై దేశాన్ని కాపాడుతుంటే ఈరోజు మీరు ఇంత స్వేచ్ఛగా పాకిస్తానీ పొగుడుతూ మాట్లాడుతున్నారంటే అది కూడా భారత్ రక్షణ దళ బిక్షే,జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఒక వర్గం ఓట్ల కోసం పాకిస్తాన్ ను పోగుడుతూ నోటికొచ్చిన మాటలు మాట్లాడకండి భారత సైన్యాన్ని కించపరిచినట్టు మాట్లాడితే కన్నతల్లిని అవమానించినట్టే అని భారతదేశాన్ని భారత సైన్యాన్ని కించపరిచినట్టు మాట్లాడితే ఊరుకునేది లేదనీ తక్షణమే దేశ ప్రజలకు దేశ రక్షణ దళాలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, మాజీ మండల అధ్యక్షులు ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, కిసాన్ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ వంగాల బుచ్చిరెడ్డి ,జిల్లా నాయకులు బయ్య రాజు ,బీజేవైఎం మండల అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, ఊగ సాయి కృష్ణ ,మండల ఉపాధ్యక్షులు పిసాల సాంబయ్య, భూత్ అధ్యక్షులు నకినబోయిన రమేష్, కుక్కల కుమారస్వామి,బయ్య శ్రీనివాస్, బండి శ్రావణ్ కుమార్ ,చెంచు రవి,బత్తిని రాజశేఖర్,వేముల సాయిరెడ్డి, భయ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# లకావత్ ఈర్య, శంకర్ ల మరణం బాధాకరం



సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ప్రజాగొంతుక/ కేసముద్రం/ నవంబర్/2ఈర్య కుటుంబాన్ని పరామర్శించి 75 కేజీల బియ్యం,నెలసరి నిత్యవసర వస్తువులు, శంకర్ కుటుంబానికి రూ.,, 4000/- అందజేసిన సమ్మి గౌడ్లికేసముద్రం మండలం పెద్దమోరి తండాకు చెందిన లకావత్ మంగమ్మ భర్త లకావత్ ఈర్య ,లకావత్ శంకర్ లు ఇటీవల అకాల మరణం చెందడంతో విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య ఈర్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఈర్య చిత్ర పటం వద్ద నివాళులర్పించి, అదేవిధంగా లకావత్తు శంకర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి ఇరువురి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు.అనంతరం ఈర్య కుటుంబానికి 75 కేజీల బియ్యం నెలసరి నిత్యవసర వస్తువులను,లకావత్ శంకర్ కుటుంబానికి రూ.4,000 ఆర్థిక సహాయం అందజేశారు చిలువేరు సమ్మయ్య గౌడ్.. సమ్మిగౌడ్ తనకున్న దానిలో కేసముద్రం మండలం లో ఇలాంటి ఎన్నో భీద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్న సందర్భాలను తండా వాసులు గుర్తు చేస్తూ స్నమ్మిగౌడ్ సేవలను కొనియాడారు..కార్యక్రమంలోలి గుగులోత్ హుస్సేన్ నాయక్, లక్ష్మణ్ నాయక్,మాజీ %వీూజ% బాలునాయక్,డోజర్ వెంకన్న,వెంకన్న,రెడ్యా, శ్రీను,శంకర్,ప్రవీణ్, యాకూబ్,కంటిపూడి అరుణ్,అందే గురువయ్య,బండారి ప్రభాకర్,శీలం యాకన్న, ఉదయ్ కుమార్, గంధసిరి నరేష్,యాకన్న,మంగ్యా ,నరేష్,ప్రసాద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం






ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ లో ఆదివారం తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గీట్ల సుమీత్ ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాల్గవ తరగతి ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను చర్చించారు.సంఘం తరఫున ప్రభుత్వానికి పలు ముఖ్యమైన డిమాండ్లు తెలియజేయాలని నిర్ణయించారు. ముఖ్యంగా వివిధ శాఖల్లో ఆఫీస్ సబార్డినేట్ హెూదాలో 20%-%25 ఏళు ్గా సేవలందిస్తున్నా ప్రమోషన్లు లభించక పదవీ విరమణ చేయాల్సి వస్తుందని బాధను వ్యక్తం చేశారు.అదే విధంగా రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, ఐదు డీఏలు మంజూరు చేయడం, పి.ఆర్.సి అమలు, అలాగే హెల్త్ కార్డుల అమలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని సంఘం ప్రత్యేకంగా కోరింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గీట్ల సుమీత్, సెక్రటరీ కవిత రాణి,కోశాధికారి సుజాత, నాయకులు శేఖర్, హరిబాబు అంకుసు సతీష్, సునీత, తరబాయి, శ్రీనివాస్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ ఆలయానికి విరాళం అందజేసిన పబ్బ మహేష్ గుప్తా.




శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,నవంబర్ 02: మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని ఏదుల్లాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ దేవాలయంకు హాజరైన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,తన వంతు సహాయంగా 75, 000 వేల రూపాయలు గుడికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,భూరెడ్డి సుదర్శన్ రెడ్డి,భూరెడ్డి యాదిరెడ్డి,భూరెడ్డి అంజిరెడ్డి,భూరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంతో కలిసి ప్రచారంలో పాల్గొన్న టి యు జేఏసీ నాయకులు



హైదరాబాద్ నవంబర్ 2 ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు ప్రపులు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రెండవ రోజురాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు ఉద్యమకారులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీని ఓడించాలని ఉద్యమకారులను గుర్తిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని వారు ప్రతి ఓటర్లను కలిసి కోరారు



# కిడ్నీ సమస్య బాధితురాలికి 15 వేల రూపాయల ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ ఆదివారం సాయి బాబా గుడి లో పనిచేస్తున్న చాట్ల శంకరమ్మ కిడ్నీ సమస్య తో బాధపడుతున్న విషయం గుడి కమిటీ సభ్యులు చెప్పడం లో యువత జనం కోసం స్వచ్ఛంద ఆధ్వర్యంలో 15000.రూపాయలు గాండ్ల సమ్మయ్య బాధితురాలికి అందజేసినారు ఈ సందర్భంగా యువత జనం కోసం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేష్ మాట్లాడుతూ సహాయం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణంలోనీ పేదలకు కష్టాలలో ఉన్న వారికి సహాయం చేయడం మా సంస్థ సభ్యులు ఎప్పుడు ముందుంటారని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో యువత ప్రధాన కార్యదర్శి జంగపల్లి మల్లయ్య గుడి కమిటీ సభ్యులు బండ అమర్ నాథ్ రెడ్డి వైద్య శ్రీనివాస్ మొల్ల రాములు కాసం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పై మాట్లాడే

# అర్హత మాజీ ఎమ్మెల్యేకి, బిఆర్ఎస్ పార్టీ నాయకులకు లేదు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ /2 అశ్వాపురం మండల అధ్యక్షుడు.ఓరుగంటి బిక్షమయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య మాట్లాడుతూ... 1980లో కాంగ్రెస్ పార్టీ నిర్మాణానికి స్థల దాత పిల్లారిశెట్టి హరిబాబు కుటుంబ సభ్యులు ఇవ్వగా ఆనాటి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒక్కొక్క రక్తపు బొట్టును చెమట చుక్కగా మార్చి కష్టపడి ఇటుక మీద ఇటుక పేర్చి ఒక అందమైన ఇందిరమ్మ భవనంగా మార్చగా అదే కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావుని రెండుసార్లు టికెట్ ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపించుకోగా 2019లో గెలిచిన రెండు నెలలకే ఆయన పార్టీ మారడమే కాకుండా మా కష్టంతో శ్రమలతో నిర్మించుకున్న పార్టీ ఆఫీసు కబ్జా చేసి తెలంగాణ భవనగా మార్చుకొని, తీర మా పార్టీ కార్యాలన్నీ మేము స్వాధీనం చేసుకోగా మాపై ఇష్టం వచ్చినట్టు మాజీ ఎమ్మెల్యే సోషల్ మీడియాలో పోస్ట్ లు పెట్టడం, పార్టీ నాయకులు మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని, మీకు ఏదైనా ఉంటే ఆ స్థలంలో మీ పార్టీ కార్యాలయం నిర్మించుకోండి దాంట్లో తప్పు లేదు, అంతేకానీ మా పార్టీ కార్యాలయాన్ని మేము స్వాధీనం చేసుకుంటే మీకు మాట్లాడే అర్హత లేదని పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు.బీసీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మచ్చు నరసింహారావు, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ ధర్నా

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 02 రాష్ట్ర భారతీయ జనతా పార్టీ బీజేపీ మరియు సంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీల పిలుపుమేరకు ఆదివారం బొల్లారం మున్సిపాలిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి భారతదేశ సైన్యం మరియు ఆపరేషన్ సింధూర్ గురించి చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బొల్లారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కె జె ఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చెపట్టారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులురవీందర్ రెడ్డి శ్రీకాంత్ చారీ అఖిల్ యోగేశ్వర్ శివ అరుణ్ బన్నీ సమీర్అంబుజ్ మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు



## కాగనిబొట్ స్మార్ట్ స్టెప్ 5 కె రన్ కార్యక్రమంలో మాదిరి పృథ్వీరాజ్ పాల్గొనడం జరిగింది

ప్రజా గొంతుక న్యూస్ నవంబర్ 02 సమాజంలో పెరుగుతున్న బెట్టింగ్ లోన్ యాప్స్ జంక్ ఫుడ్ మొబైల్ వ్యసనం మరియు రూట్ట్ లర్నింగ్ వంటి సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది ప్రముఖ అతిథులుగా పాల్గొన్న శ్రీ అంజనేయ రెడ్డి మాజీ డీజీపీ లిప్స్ రేటడ్ మరియు డా కె ఐ వరప్రసాద్ రెడ్డి పద్మభూషణ్ అవార్డు గ్రహీత మరియు శాంత బయోటెక్ చైర్మన్ చేత ఫ్లాగ్ ఆఫ్ చేయబడిన ఈ రన్‌లో పటాన్‌చేరు ప్రాంతం నుంచి అనేకమంది విద్యార్థులు తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఆరోగ్యవంతమైన జీవనశైలి అవగాహనతో కూడిన సమాజం అనే సందేశాన్ని అందించిన ఈ 5కె రన్‌లో భాగమవడం గర్వంగా ఉంది అని మాదిరి పృథ్వీరాజ్ తెలిపారు కార్యక్రమంలో పటాన్చెరువు పట్టణ సిఐ వినాయక రెడ్డి కళాశాల యాజమాన్యం ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు



## పి డి ఎస్ యూ 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా లక్షట్ పేట్ ఆదివారం డిసెంబర్ 10, 11, 12 తేదీలలో వరంగల్ లో జరిగే పిడిఎస్యు 23వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో పోస్టర్స్ ను ఆవిష్కరించినారు ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీకాంత్ మాట్లాడుతూ.విప్లవ విద్యార్థి ఉద్యమంలో పి డి ఎస్ యు చెదిరిపోని చరిత్రను లిఖించింది. ఉస్మానియా యూనివర్సిటీలో పురుడు పోసుకొని నేను దేశవ్యాప్తంగా అర్ధ శతాబ్దానికి పైగా విద్యార్థుల గొంతుకగా పనిచేస్తూ ఉజ్వలమైన చరిత్రను సృష్టించింది.మతోన్మాద, చాందసవాదులకు పాలకవర్గాలకు సింహ స్వప్నమైంది. విద్యార్థి సంఘం కేవలం విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం పరిమితమే కాకుండా నిరుద్యోగ, మహిళా, రైతంగా, కార్మిక ఉద్యమాలకు బాసటగా నిలుస్తుంది అన్నారు. విద్యార్థులను కూడగట్టి ఉద్యమాన్ని ఉద్యమిస్తుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నూతన జాతీయ విద్యా విధానం 2020, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, మోడీ గత 12 ఏళ్లుగా అవలంబిస్తున్న విధానాల వల్ల దేశంలో విపత్కార పరిస్థితి నెలకొంది అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న విద్యారంగానికి అనేకమైన హామీలు ఇచ్చి విఫలమైంది.ఈ తరుణంలో పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం రాష్ట్ర మహాసభలు నిర్వహించి విద్యారంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా డిసెంబర్ వరంగల్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఈ మహాసభలకు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కార్తీక్, విజయ్ శ్రావణ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లును ఆవుల రాజిరెడ్డి.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 02:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లును మెదక్ జిల్లా శివంపేట మండల కేంద్రంలోని సికింద్రా పూర్ గ్రామంలో మొట్టమొదటిగా ఇందిరమ్మ ఇల్లును రా తోటి రాములమ్మ లక్ష్మయ్య గౌడ్ దంపతులు నిర్మించుకున్న ఇంద్రమ్మ ఇల్లును రిబ్బన్ కట్ చేసి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నూతన గృహాన్ని నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవరెడ్డి, పులిమామిడి నవీన్ గుప్తా, గోమారం మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, గ్రామస్తులు ఆంజనేయులు, మల్లేష్ యాదవ్ లస్కరి ఆంజనేయులు, రాజశేఖర్ మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డాక్టర్ వాసిరెడ్డి రామనాథం కి ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు

తెలియజేసిన తల్లాడ మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు- లిఅధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజుఆదేశాల మేరకు ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు సుమారు 40 సంవత్సరాలు రాజకీయ జీవితం ప్రజాసేవ కి అంకితం నిడారంబరుడు...లిఆత్మీయులు...లిఅందరివాడు..ఆపద్బాంధవుడు...డాక్టర్ వాసిరెడ్డి



రామనాథం మధిర గడ్డపై.. చరిత్రలో ఆయనది ఒక చరిత్ర మధిర ప్రాంత ప్రజలు గొప్పగా పిలుచుకునే పేరు డాక్టర్ ఆయనే మన ఆపద్బాంధవుడు అందరివాడు ఆత్మీయులు ప్రజాసేవకు తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప దర్శనికులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం . సుమారు 1987 నుండి వారు రాజకీయ జీవితాన్ని ప్రారంభించి మధిర పట్టణంలో ప్రజా వైద్యశాల పేరుతో ప్రజలకు సేవ చేసేందుకు ఓ ఆస్పటల్ ఏర్పాటు చేసి ఆ రోజుల్లో ప్రాణదాతగా పేరుగాయించి ఇటు రాజకీయంలోనూ అటు ప్రజాసేవలోనూ వారి జీవిత ప్రస్థానాన్ని సాగిస్తూ మధిర గ్రామ సర్పంచ్ గా..మార్కెట్ కమిటీ చైర్మన్గా.. విజయవాడ కనకదుర్గ పాలకమండలి సభ్యులుగా.. టిడిపి రాష్ట్ర నాయకులుగా.. సుమారు 40 సంవత్సరాలు పాటు ప్రజా జీవితంలో అలుపెరగని నాయకుడిగా వారి వయసును కూడా లెక్కచేయకుండా వర్ధిల్లుతున్న డాక్టర్ వాసిరెడ్డి రామనాథం 85 పుట్టినరోజు సందర్భంగా టిడిపి దిమ్మ ఆవరణంలో కార్యకర్తల, నాయకుల ఆధ్వర్యంలో పుట్టిన రోజు వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి బాబు,టిడిపిటౌన్ అధ్యక్షులు మక్కా కృష్ణార్జున నారపోగు ప్రసాద్ బాబు, సురేష,కార్యదర్శలు , పాల్గొని డాక్టర్ వాసిరెడ్డి రామనాథన్ కి ఘనంగా పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేసి మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గొల్లగూడెం నాగేశ్వరరావు, టిడిపి కార్యదర్శి కార్యవర్గ సభ్యులు గ్రామ సభ్యులు టిడిపి యువ నాయకులు స్వీటు తినిపించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి టిడిపి కార్యవర్గ సభ్యులు పవన్, కిషోర్ , తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందర తదితరులు పాల్గొన్నారు.



## ఆర్కె 6 కాలనీ లో సింగరేణి విశ్రాంత

### ఉద్యోగుల పలు సమస్యలపై సమావేశం.

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఆర్కె 6 కాలనీలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించినారు ఈ సమావేశంలో పలువురు విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ ను కరువు భత్యంతో కూడిన పెన్షన్ ను 50% పెంచాలని అధికారులకు మాదిరిగానే విశ్రాంత ఉద్యోగులకు కూడా సి పి ఎం ఆర్ ఎస్ మెడికల్ హెల్త్ కార్డు 25 లక్షల వరకు వైద్య ఖర్చులు అందించాలని ,2016 నుండి పెరిగిన గ్రాడ్యుటి 20 లక్షలు విశ్రాంత ఉద్యోగులకు చెల్లించాలని ఏరియా హాస్పిటల్ లో ఉచితంగానే వైద్యం అందించాలని , సింగరేణిలో మారు పేర్లు సరి చేయాలని మెడికల్ బోర్డు ను వెంటనే ఏర్పాటు చేయాలని విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సింగరేణి యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ విమానం చేసినారు ఈ సమావేశంలో అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య , సీనియర్ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు ఏ గంగయ్య ,నాయకులు బెక్కెం రాములు , భూపతి మల్లయ్య, బి కొమురయ్య, ఏ పోశం , కే బుగ్గయ్య జి బుచ్చయ్య, కె చారి , లచ్చయ్య , దేవిడ్ తదితరులు పాల్గొన్నారు

### ప్రభుత్వ సన్న బియ్యం పథకాన్ని ప్రజలందరూ

## సద్వినియోగం చేసుకోవాలి : రేషన్ డీలర్ నరేందర్ రెడ్డి



ప్రజా గొంతుక న్యూస్ //సిద్దిపేట జిల్లా 02నవంబర్ ప్రభుత్వం అందజేస్తున్న నిరుపేదలకు సన్నబియ్యం పథకాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకొవాలని రేషన్ డీలర్ నరేందర్ రెడ్డి అన్నారు భూంపల్లి మండలం మోతే గ్రామంలో ప్లాస్టిక్ రహిత బ్యాగులలో సన్న బియ్యన్ని లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ చల్మెడ నర్సింలు, పలువురు లబ్ధిదారులు,రేషన్ డీలర్ జిల్లా నాయకులు పలువురు పాల్గొన్నారు

## తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో

ఐకెపి వడ్లు కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ గారు



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిది అద్దంకి నరసింహారావు బిఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా.సుధాకర్ గారువద్దు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న రైతులని ఉద్దేశించి వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ గారు మాట్లాడుతూ రైతు సోదరులందరూ తమ పండించిన వరి ధాన్యాన్ని శాతం వచ్చేటట్లు చూసుకోవాలని రైతు సోదరులకు సొసైటీ ద్వారా ఉపయోగపడే బస్తాలను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని రైతు సోదరులు వారికి ఉపయోగపడే బస్తాలను సరిపడా తీసుకోవాలని ఎక్కువ తీసుకొని వృధా చేయకూడదని ఈ సొసైటీ పరిధిలో మీరు అమ్మకం చేసే ధాన్యం విషయంలో ఎటువంటి సందేహాలు ఉన్న అగ్రికల్చర్ ఏవో ఆఫీసర్లు నిత్యం అందుబాటులో ఉంటారని తమ సమస్యలను వారి వద్దకు చేర్చితే వెంటనే పరిష్కరిస్తారని ఈ సభాముఖంగా తెలియజేయడం జరిగింది. రైతు సోదరుల విషయంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముందంజలో ఉందని ఎటువంటి సమస్యనైనా రైతు వారి పరంగా వెంటనే పరిష్కరిస్తుందని నిత్యం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల ఏకపక్షపాతిగా ఉందని తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాపా.సుధాకర్ గారు చెప్పడం జరిగింది. ఇటీవల కాలంలో వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ గారిని గంగిదేవి పాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్ర రావు గారు సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ గారి ఆధ్వర్యంలో కాపా సుధాకర్ గారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు, సొసైటీ డైరెక్టర్లు, అధికారులు పాల్గొనడం జరిగింది.



## ఓదెలలో సీఎం రేవంత్ వ్యాఖ్యలపై బీజేపీ ఆగ్రహం దిష్టిబొమ్మ దహనం

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండల కేంద్రంలో జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఆపరేషన్ సింధూర్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేపట్టగా, పోలీసులు అడ్డుకోవడం జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ మాట్లాడుతూ, "జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి భయంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను మభ్యపెట్టేలా మాట్లాడుతున్నారు. ఓట్ల కోసం ఆపరేషన్ సింధూర్ పై అసభ్య వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికి అవమానం," అని తీవ్రంగా ఖండించారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండల అధ్యక్షుడు విమర్శించారు. "ఒక ఎమ్మెల్యే కూడా రైతులను పరామర్శించకుండానే ప్రచార యాత్రల్లో తిరుగుతున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మరచి ఇప్పుడు ఏ ముఖంతో ఓట్లు అడుగుతున్నారు?" అని ఆయన ప్రశ్నించారు.రైతుల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు ఒక ఎకరాకు రూ.35 వేల నష్టపరిహారం అందించాలి. అలాగే కూరగాయలు పండించే రైతులకు కూడా పరిహారం చెల్లించాలని, తడిసిన వడ్లను ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.టి.సి కొలనూర్, జిల్లా నాయకులు తీర్థాల కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం, మెడుదుల రాజ్‌కుమార్, మండల ఉపాధ్యక్షులు రామినేని రాజేంద్రప్రసాద్, పోలోజు శ్రీహరి, కార్యదర్శి కొత్తం శ్రీనివాస్‌రెడ్డి, శాతల్ల కుమార్, మెరుగు కృష్ణ, బూత్ అధ్యక్షులు కొక్కుల శ్రీకాంత్, క్యాతం మల్లేష్, బేరం తిరుపతి, చీదురు సాగర్ తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు        చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

సోమవారం03నవంబర్2025

# ఘనంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పుట్టినరోజు వేడుకలు.






ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు విద్యార్థి దశ నుండే అలవడిన సామాజిక సేవా కార్యక్రమాల ప్రభావం రాజకీయాలవైపు నడిపించిందని ఆ నేపథ్యంలోనే అన్న నందమూరి తారక రామారావు ఆశయాలు ఆలోచనలతో ప్రేరణ పొంది ఆయన స్థాపించిన తెలుగు దేశం పార్టీ లో చేరానని దరిమిలా మూడు పర్యాయాలు మధిర సర్పంచ్ గాఒకసారి మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ గా ప్రజాసేవ చేసే భాగ్యం కలిగిందని ఖమ్మం పార్లమెటరీ టిడిపి కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు. మధిర పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో నాయకులు కార్యకర్తలు సమక్షంలో డాక్టర్ రామనాథం 85వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ రామనాథం మాట్లాడుతూ ఒకవైపు వైద్య వృత్తి కొనసాగిస్తూనే అంకితభావంతో వరకు పార్టీలో పనిచేస్తున్నానని ఎన్ని ఒడిదుడుకులు ప్రలోభాలు వచ్చినా పసుపు జెండా వదలిపెట్టలేదని కార్యకర్తలు నాయకుల కృషి అండదండలతో యిది సాధ్యమైందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మెజార్టీ సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్ రూరల్ అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు బోనకల్ ఎర్రుపాలెం వైరా అధ్యక్షులు దోమందుల సామేలు రావుట్ల సత్యనారాయణ సురేంద్ర జిల్లా నాయకుడు వంగాల రామకోటి పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు పట్టణ మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు బోనకల్ కార్యదర్శి మరీదు బకరయ్య మైనేని రవి సీనియర్ నాయకులు చావా శివాజి జంగా గురువులు చెన్నం స్వామి భాగం రమేష్ కోనేరు రాణి మేడేపల్లి రాణి జయరాజు తదితరులు మాట్లాడుతూ డాక్టర్ రామనాథం నిబద్ధత కలిగిన నాయకుడని పదవులు అనుభవించిన కొందరు స్వార్థపరులు పార్టీని విడిచిపెట్టినా మడమ తిప్పని నాయకుడిగా రామనాథం పార్టీకి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఆయన సేవలు నిబద్ధత దృష్టిలో పెట్టుకుని ఆయనను రాష్ట్ర కమిటీకి అధ్యక్షుడిగా నియమించాలని జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకి విజ్ఞప్తి చేసారు. ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు సంతోషంగా జరుపుకోవాలని వక్తలు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.ఈసందర్భంగా డాక్టర్ రామనాథం కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేసారు.కార్యక్రమంలో నాయకులు మేడా వెంకటేశ్వరరావు అనుమోలు సతీష్ ఈదర వెంకటేశ్వరరావు యడవల్లి నాగభూషణం నాగులంచ శ్రీనివాసరావు పాశం రామనాథం మన్నేపల్లి రత్నకుమారి కేశవపట్నం రామయ్య దేవభక్తుని వెంకట్ చావా రాము తిరుపతి కృష్ణమూర్తి వీరవల్లి కోటేశ్వరరావు పాశం వెంకటేశ్వర్లు బనమ్ సాహెబ్ వట్టికొండ రామ్మోహన్ వాసిరెడ్డి ఈశ్వర్ జమ్ముల కోటేశ్వరరావు వాసిరెడ్డి ప్రకాశరావు వేల్పుల కొండ నిర్మల వినుకొండ కృష్ణమూర్తి మైనీడి జగన్మోహన్ వాసిరెడ్డి నాగేశ్వరరావు పోతినేని కోటేశ్వరరావు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.అనంతరం అతిథులందరికీ పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు భోజనాలు ఏర్పాటుచేశారు.

# మణుగూరులో కాంగ్రెస్ పార్టీ ఆస్తి తిరిగి స్వాధీనం కార్యకర్తల విజయోత్సవం- పొదెం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం ప్రజా గొంతుకు న్యూస్ నవంబర్/2 కాంగ్రెస్ పార్టీ ఆఫీస్, మణుగూరు ০ పార్టీ కార్యకర్తల ఆస్తి ০ కబ్జాదారుల వద్ద నుండి తిరిగి కాంగ్రెస్ ఆధీనంలోకి రావడం పార్టీకి ఒక శుభపరిణామం అని తెలిపారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.పొదెం వీరయ్య (భద్రాద్రి కొత్తగూడెం జిల్లా).“డీసీసీ అధ్యక్షులుగా నేను, పినపాక ఎమ్మెల్యే .పాయం వెంకటేశ్వర్లు .పినపాక%-%మణుగూరు కాంగ్రెస్ కార్యకర్తలకు, నాయకులకు ఎల్లప్పుడూ అండగా ఉంటాం,” అని తెలిపారు. పినపాక నియోజకవర్గంలోని మణుగూరులో చారిత్రాత్మక ఘట్టం చోటు చేసుకుంది.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకులు భారీ ర్యాలీగా బయలుదేరి, గతంలో బిఆర్ఎస్ పార్టీ భవనంగా మార్చబడిన ఇందిరా భవన్‌ను తిరిగి కాంగ్రెస్ కార్యాలయంగా స్వాధీనం చేసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీని విడిచిన అనంతరం, కాంగ్రెస్ పార్టీ ప్రతీకగా ఉన్న ఇందిరా భవన్‌ను బిఆర్ఎస్ భవన్‌గా మార్చి, జెండాలు, ఫర్నిచర్, బోర్డులు మార్పు చేసిన విషయం అందరికీ తెలిసిందే.ఈ అన్యాయానికి ముగింపు పలుకుతూ, నేడు కాంగ్రెస్ కార్యకర్తలు ర్యాలీగా వెళ్లి బిఆర్ఎస్ పార్టీ గుర్తులు తొలగించి, కాంగ్రెస్ జెండాను తిరిగి ఎగురవేశారు.కాంగ్రెస్ నాయకత్వం, త్యాగం చేసిన కార్యకర్తల కృషి ఫలితంగా ఇందిరా భవన్ తిరిగి కాంగ్రెస్ పతాకం కిందకి వచ్చింది- పొదెం.గతంలో సీఎల్పీ లీడర్ గా భట్టి విక్రమార్క గారు మరియు నా నేతృత్వంలో కాంగ్రెస్ భవనాన్ని స్వాధీనం చేసుకోవడానికి వెళ్లినప్పుడు, బిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులను అడ్డం పెట్టుకొని అడ్డుకున్న విషయం కార్యకర్తలకు, నాయకులకు సుపరిచితం.ఆనాటి పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి . మణుగూరు పర్యటన సందర్భంగా,కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత కార్యకర్తల కృషితో నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని తిరిగి స్వాధీనం చేసుకుంటామని హామీ ఇచ్చారు.ఈరోజు ఆ మాటను నిజం చేస్తూ, కార్యకర్తల త్యాగం, పట్టుదల ఫలించింది.ఇది కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవం తిరిగి గెలిచిన క్షణం.కాంగ్రెస్ పార్టీ తిరిగి ప్రజల గుండెల్లో స్థానం సంపాదిస్తోంది.పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , జిల్లా మంత్రులు - కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారు.

# పేదింటి యువకుడి ప్రాణాలు కాపాడిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




రాజగోపాల్ రెడ్డి చేసిన సహాయానికి జీవితాంతం రుణపడి ఉంటామంటున్న కుటుంబ సభ్యులు చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు నెల్లి గణేష్(26) గత కొద్ది కాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. కిడ్నీలు దెబ్బతిన్నాయని కిడ్నీ మారిస్తే కానీ బ్రతకడని డాక్టర్లు చెప్పారు.కిడ్నీ మార్పిడి చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చవుతాయని కూడా చెప్పారు.తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అంత డబ్బు తమ దగ్గర లేకపోవడంతో భగవంతునిపై భారం వేసి రోజులు వెలదీస్తున్నారు.నెల్లి గణేష్ ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుండడంతో విషయాన్ని స్థానిక నాయకులు గౌరవ మునుగోడు శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే తన వ్యక్తిగత సిబ్బందిని ఆసుపత్రికి పంపించి కిడ్నీ మార్పిడి చికిత్స చేయడానికి కావలసిన ఏర్పాటు చూడాలని ఆదేశించారు.12. 50 లక్షల రూపాయలను కామినేని ఆసుపత్రికి చెల్లించి గణేష్ కు కిడ్నీ మార్పిడి చికిత్స చేయించారు. చికిత్స అనంతరం కామినేని ఆసుపత్రికి వెళ్లి గణేష్ బాగోగులు తెలుసుకున్నారు. గణేష్ కుటుంబ సభ్యులకు నేనున్నాను మీరు ధైర్యంగా ఉండండి అని భరోసా ఇచ్చారు.తన కుమారునికి సొంత ఖర్చులతో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించి కార్పొరేట్ వైద్యం అందించిన రాజగోపాల్ రెడ్డి కి గణేష్ తల్లిదండ్రులు చేతులెత్తి నమస్కరించారు.నా కుమారునికి పునర్జన్మ ప్రసాదించావన్నారు.నెల్లి గణేష్ కు సొంత ఖర్చులతో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించడంతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉదార స్వభావానికి సహాయం చేసే గుణానికి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న చిన్న కొండూరు ప్రజలు




చౌటుప్పల్(ప్రజా గొంతుక న్యూస్) చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తలపెట్టిన ఉచిత కంటి వైద్య శిబిరానికి తరలి వెళ్లిన చిన్న కొండూరు గ్రామ పెద్దలు వృద్ధులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ శాఖ అధ్యక్షులు బక్క కిషన్, ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు, సర్పంచ్ బక్క శ్రీనాథ్, ఉప సర్పంచ్ తీగల చంద్రయ్య, గడ్డం సత్తయ్య, ఊదరి రమేష్, బక్క స్వామి, నత్తి శంకరయ్య, మరియు గ్రామ పెద్దలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# మొంథా తుఫాన్ కి నేలకొరిగిన వరి



ఆదుకోవాలని రైతు వేడుకోలుప్రజా గొంతుక న్యూస్,(నవంబర్ 02)సూర్యాపేట: అకాల మొంతా తుఫాన్ కి తాను సేద్యం చేసిన రెండున్నర ఎకరాల్లో సేద్యం చేసిన వరి పంట నేలకొరిగిందని సూర్యాపేట జిల్లా మునగాల మండలం నర్సింహుల గూడెం గ్రామానికి చెందిన ఉయ్యాల వెంకటేశ్వర్లు ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరతతో ఇబ్బందులు పడ్డామని,ఈ ఏడాది పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదని అకాల తుఫాన్ వలన అపార నష్టం కలిగించిందని వాపోయారు. హార్వెస్టర్లతో వరి కోపిస్తానికి ఎక్కువ పెట్టుబడి అవుతుందని అన్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు

# అయ్యప్ప స్వాములకు 120 కేజీల ఉప్పు ప్యాకెట్లు వంట సామాగ్రి.



- బోయపాలెం చిన్న నరసింహులు వంట సామాగ్రి- 120 కేజీల ఉప్పు ప్యాకెట్లు రవికాంత్ రెడ్డిజోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పాత హౌసింగ్ బోర్డులో కొలువైన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప మాల ధారణ లో ఉన్న స్వాముల కొరకు దాదాపు 60 రోజులు అన్నదానం నిర్వహిం చే కార్యక్రమంకు తన వంతుగా సహాయంగా ఎర్రమట్టి వీధి కి చెందిన బోయ పాలెం చిన్న నరసింహులు వంట సామాగ్రి 120 కేజీల ఉప్పు ప్యాకెట్లు రవి కాంత్ రెడ్డి స్వామికి ఇవ్వడం జరిగినది. శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులందరి పై స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని రవికాంత్ రెడ్డి స్వామి తెలిపారు.

# దేశాయిపల్లి ఎక్స్ రోడ్లో సీఎం దిష్టిబొమ్మ దహనం



మహమ్మదాబాద్ నవంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంధర్నా కార్యక్రమంన్ని ఉద్దేశించి ఉమ్మడి మహమ్మదాబాద్.గండీడ్ మండల అధ్యక్షులు మూస నర్సింలు. విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూజూబ్లీహిల్స్ ఎన్నికల లో భాగంగా తెలంగాణ సీఎం మాట్లాడిన మాటలు తెలంగాణ ప్రజల తలదించుకునే విధంగా ఉన్నాయని మీరు మీ రాజకీయం కోసం భారత సైనికుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బ తీసే విధంగా భారత ప్రభుత్వాన్ని తక్కువ చేసి మాట్లాడడం. సమంజసం కాదు, వెంటనే భారత సైన్యానికి క్షమాపణ చెప్పాలి, అని తెలంగాణ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా మాట్లాడే సీఎం వెంటనే రాజీనామా చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో.సీనియర్ నాయకులు కొమురె లక్ష్మయ్య , ప్రధాన కార్యదర్శిలు, కాశీనాథ్, నరహరి రెడ్డి, పవన్ కుమార్, నవీన్ కుమార్, శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, భద్రేశ్వర్, తిరుపతి గౌడ్ జయవర్ధన్ రెడ్డి, యువ మోర్చా రవీందర్, కొత్తపల్లి కృష్ణ, చందు, నరసింహులు, భూత్ అధ్యక్షులు రాజు, ఎస్టి మోర్చా రమేష్ నాయక్ కృష్ణయ్య, నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల పోరాటాన్ని అవమానపరచొద్దు

మందా సైదులు సిపిఎం మధిర మండల కార్యదర్శి....ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు గౌరవ మిరియాల వెంకటరమణగుప్తా (కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు) మీరు చెప్పినట్లు కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ నుండి మీరు స్పందించి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కి సమాచారం అందిస్తే ఆ సమాచారం అందుకున్న వెంటనే బట్టి విక్రమార్క కలెక్టర్ ని ఆదేశించి ముస్లిం కాలనీ ఎంప్లాయిస్ కాలనీ హనుమాన్ కాలనీల సమస్య పరిష్కారం చేయడం కోసం పరిశీలనకు వస్తే మంచి విషయమే. ముస్లిం కాలనీ ప్రజలు రాత్రంతా నిద్ర లేక ఇళ్లల్లోకి మరుగు నీరు పాములు తేళ్లు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతుంటే వెంటనే ఆరోజు సాయంత్రం 5-00 గంటలకు స్పందించినట్లయితే ఆ రాత్రి ముస్లిం కాలనీ ప్రజల ఇళ్లల్లోకి నీళ్లు వెళ్ళేవి కావు కదా? అంత ముందుగానే ఎందుకు స్పందించలేకపోయారు? ప్రజలు తమ దయ్యైనస్థితిని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం కోసం మెయిన్ రోడ్డు పై వర్షాన్ని లెక్కచేయకుండా పసి పిల్లలతో వచ్చి రెండు గంటల పాటు రోడ్డుపై నిలబడి ఘర్షణపడి పోరాడితే చేసేదేమీ లేక దిగివచ్చిన యంత్రాంగం మీ దయ దక్షిణ్యాలతో వచ్చినట్లు ప్రకటించడం మీకు సబబే. మీరు ఫోన్ చేస్తే బట్టి స్పందించిన మాట నిజమే అయితే చాలా మంచిది మేము కూడా సిపిఎం పార్టీగా సంతోషిస్తాం. మధిర పట్టణంలో కోట్లాది రూపాయలతో నిర్మించిన వంద పడకల హాస్పిటల్ ప్రారంభించక పోవడం వల్ల ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. మతిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పేరుతో పగలగొట్టిన రోడ్లన్నీ ప్రమాదంగా మారి దిక్కు తోచని స్థితిలో ప్రజలు ఉన్నారు. పేద ప్రజలు చాలామంది మీ ప్రభుత్వం ఇల్లు ఇస్తుందేమో అని ఆశగా ఎదురుచూస్తున్నారుఒంటరి మహిళలు వితంతు పెన్షన్లు వికలాంగుల పెన్షన్లు ఇలా చెప్పుకుంటూ పోతే చాంతాడంత లిస్టో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మధిర డిపో కి కేటాయించిన బస్సులు మాయమైపోతున్నాయి మధిర ప్రాంతంలో తిరిగే బస్సులు తగ్గిపోయాయి. ఖమ్మం నుండి మధిర వచ్చే ప్రతి బస్సు కిక్కిరిసిపోతుంది ఇది ఒక ప్రధానమైన సమస్యగా ఉంది. మధిర పట్టణం వెంబడి పెద్ద మొత్తంలో చెత్త డంపింగ్ యార్డ్ ప్రమాదకరస్థాయిలో ఉంది దానికి పరిష్కారం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ సమస్యలు ఎన్ని రోజులు గౌరవ కాంగ్రెస్ నాయకులకు కనిపించలేదా? కనిపించిన బట్టి విక్రమార్క కి చెప్పటానికి తీరిక దొరకలేదా? ఒకవేళ తీరిక దొరికిన ఫోన్ చేసి చెప్పడానికి ఫోన్ నెంబర్ లేదా? (అంటే మా ఉద్దేశం ముస్లిం కాలనీ ప్రజల సమస్యను ఫోన్ కాల్ లో చెప్పారు కదా అందుకే ఈ సమస్యలు కూడా చెప్తారని) మీరు ఫోన్ నెంబర్ ఎప్పుడు తీసుకుంటారు ?ఈ సమస్యలపై భట్టికి ఎప్పుడు చెప్తారు? ఈ సమస్యలు ఎప్పటిలోగా పరిష్కారం చేస్తారు? ప్రజలకి స్పష్టమైన హామీ ఇస్తే పోరాటాలు జోలికి వెళ్లకుండా ఉంటారు. సిపిఎం పార్టీ అంటే పోరాటం చేయాల్సి ఉంటుంది కానీ మీరు అధికార పార్టీ నాయకులు ఫోన్ చేస్తే సరిపోతుంది కదా అందుకే ఈ సమస్యలను వెంటనే పరిష్కరించండి. ప్రజా పోరాటాలను కించపరిస్తే చరిత్ర పై అవగాహన ఉన్నవారుఆనాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పోరాడింది స్వాతంత్రం వచ్చింది అని నమ్మే వాళ్ళుకాదు కాదు బ్రిటిష్ వాళ్లే స్వాతంత్రం ఇచ్చి వెళ్లారు కాంగ్రెస్ పోరాటం వల్ల కాదు అనే భ్రమలో పడిపోతారు. కాబట్టి చరిత్ర తెలుసుకొని వాస్తవాల వైపు నిలబడటం వాస్తవాల్ని ప్రజలకు చెప్పటం మంచి రాజకీయాలు అవుతాయని సిపిఎం పార్టీ భావిస్తుంది.



పోరాడిన ప్రజలకు _అభినందనలు








# వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలి

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రజా గొంతుక న్యూస్,(నవంబర్ 02)సూర్యాపేట:వినియోగదారులకు ఆన్లైన్ సర్వీస్ ద్వారా మెరుగైన సేవలు అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. పట్టణంలోని ఆదివారం సూర్యాపేట మొబైల్స్ , ఆన్ లైన్ సర్వీసెస్ షాపును నిర్వాహకులు సందనబోయిన మధు కృష్ణ అబ్దుల్ రియాజ్ తో కలిసి షాప్ ను ఆయన ఆదివారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నిరుపేద పట్టణ ప్రజలను దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు మెరుగైన సేవలు అందించి వారి నుంచి ఆధార అభిమానాలను చేరువ అయ్యేవిధంగా అన్ని రకాల మొబైల్స్ సేల్స్ అండ్ సర్వీసెస్ ఆన్లైన్ సేవలు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మీరా, నాయకులు వెలుగు వెంకన్న,ఆకుల లవకుశ, ఆయుబ్ ఖాన్, కోల నిరంజన్ వీర్ల వాసు, యాట వెంకన్న, బైరు వెంకన్న, కోల లక్ష్మణ్, కొండ శ్రీను, పందిరి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.




# నేడు తుక్కుగూడలో విద్యుత్ వినియోగదారులఅవగాహనసదస్సు

మామిడిపల్లి విద్యుత్ సబ్‌డివిజన్‌లో వినియోగదారుల సదస్సు నవంబర్ 3న (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 02:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీలో..నవంబర్ 3వ తేదీ సోమవారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మామిడిపల్లి విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయం (తుక్కుగూడ)లో వినియోగదారుల సదస్సు నిర్వహించబడుతుంది. ఈ సదస్సులో లో వోల్టేజ్, విద్యుత్ బిల్లుల్లో హెచ్చు-తగ్గులు,పేరు మార్పిడి,కేటగిరీ మార్పులు తదితర వినియోగదారుల సమస్యలను స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. కందుకూరు,మహేశ్వరం,పహాడిషరీఫ్,బాలాపూర్ మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తప్పక హాజరు కావాలని కోరుతున్నాము. శంకర్,ఏడిఈ మామిడిపల్లి సబ్‌డివిజన్ (తుక్కుగూడ)

# వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో ఘనంగా వన సమారాధన

ప్రజా గొంతుక న్యూస్, (నవంబర్ 02)సూర్యాపేట: పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు మీలా మహదేవ్,మీలా వాసుదేవ్ సౌజన్యంతో పట్టణానికి సమీపంలోని గాంధీ నగర్ లో గల దివంగత నేత మీలా సత్యనారాయణ తోటలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆర్యవైశ్య ప్రముఖులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, ఉద్యోగులు, సంఘ నాయకులు, కులస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పరమశివునికి ప్రత్యేక అభిషేకాలతో పాటు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి వన భోజనం చేశారు. అనంతరం పలువురు ప్రముఖులు మాట్లాడుతూ కార్తీక వన సమారాధనతో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరుస్తుందన్నారు. సామాజిక సంఘటిత శక్తిని చాటేందుకు వేదికగా వన సమారాధన కార్యక్రమాలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వన సమారాధనతో మన సంస్కృతి, సంప్రదాయాలపై చిన్నారులకు అవగాహన కలగడంతో పాటు బంధం, స్నేహం బలపడతాయని అన్నారు. వన సమారాధన కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన వారందరిని అభినందించారు. ఈ వేడుకలలో వందలాదిమంది ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. చిన్నారులకు,పెద్దలకు పలు రకాల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్తలు మీలా మహాదేవ్, మీలా వాసుదేవ్, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సింగిరికొండ రవీందర్, ఈగ వెంకటేశ్వర్లు, తోట శ్యాంప్రసాద్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కార్యక్రమ ఆర్గనైజర్లు కలకోట లక్ష్మయ్య,పబ్బతి వేణుమాధవ్, కక్కిరేణి చంద్రశేఖర్ ఈగ దయాకర్,చల్లా లక్ష్మయ్య,శ్రీరంగం రాము, దేవరశెట్టి సత్యనారాయణ,గుండా శ్రీధర్, తల్లాడ సోమయ్య , పోలా రాధాకృష్ణ, బెలిదే శ్రీనివాస్ ,మిట్టపల్లి రమేష్,మంచాల శ్రీనివాస్,మనసాని నాగేశ్వర రావు,నూక రవి శంకర్, దేవరశెట్టి వెంకటేశ్వర్లు,తాళ్లపల్లి రామయ్య,చింత వెంకన్న ,గుడుగుంట్ల విద్యాసాగర్ ,బ్రాహ్మణ పల్లి బ్రహ్మయ్య,బ్రహ్మదేవర సరస్వతి, జూలకంటి నాగరాజు,మీలా విజయ,మీలా వీరమని,మిట్టపల్లి శ్రీదేవి,తదితరులు పాల్గొన్నారు.





# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన డీసీసీ జిల్లాఅధ్యక్షుడుకొమ్మూరి ప్రతాప్ రెడ్డి

నర్మెట అక్టోబర్ 2 ప్రజాగొంతుక గుంటూరుపల్లి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ కి.శే గాదెమోహన్ రెడ్డి భార్య మెరిల్లమ్మకు తెలంగాణ ప్రభుత్వ సీఎం రిలీఫ్ ఫండ్ కింద 1,75,000/- చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ."కాంగ్రేస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్కనే ఉంటుంది. ఇలాంటి కష్టసమయంలో కుటుంబాలకు అండగా నిలవడం మా ప్రభుత్వ బాధ్యత. ఈ సహాయం వారికి కొంత ఉపశమనం ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలోజనగాం మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు గంగం నరసింహారెడ్డి,మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ, లింగాల నర్సిరెడ్డి,జనగాం టౌన్ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి వలబోజు శ్రీనివాస్,దిశా నెంబర్ బక్క శీను,మండల కార్యదర్శి కన్నబోయిన కృష్ణ,మండల సలహా కార్యదర్శి వంగా భూపాల్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు ఇనుగాలా రవీందర్ రెడ్డి, మంకెన మోహన్ రెడ్డి,గుంటూరుపల్లి గ్రామ అధ్యక్షుడు తుంగ యాదగిరి,నర్మెట గ్రామ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్,సీనియర్ నాయకులు తీగుళ్ల భూపతిరెడ్డి, శివరాత్రి కుమార్, చిన్నపరెడ్డి, రవిరెడ్డి, భాస్కర్, కడారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# సోమయ్య మృతదేహానికి నివాళులర్పించిన మాస్ లైన్ నాయకులు

ప్రజా గొంతుక నవంబర్ 2 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి ములకలపల్లి మండలం కమలాపురం గ్రామ పంచాయతి చలమన్ననగర్ గ్రామ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ శాఖ సభ్యులు మడకం చిన సోమయ్య,శుక్రవారం రాత్రి ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. ఆదివారం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చిన్న సోమయ్య మృతదేహం పై పార్టీ జెండాను కప్పి నివాళులు అర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యులు పోతుగంటి లక్ష్మణ్,మండల కమిటీ సభ్యులు నకిరకంటి నాగేశ్వరరావు,యర్రగొర్ల రామారావు,నాయకులు చవళ్ళ శివ,బండారు నరేందర్, వేముల శ్రీను,వేముల రవి మడకం ఆది మడివి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ల సాధనకు రిలే నిరాహార దీక్ష




జగిత్యాల జిల్లా నవంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండవ రోజు కొనసాగిన బీసీ రిజర్వేషన్ల సాధన కొరకై రిలే నిరాహార దీక్ష ఈ దీక్షకు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మద్దతు ప్రకటించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు ఈ ఉద్యమం ఆగదని ఈ బీసీ రిజర్వేషన్ల ప్రక్రియను నైన్త్ షెడ్యూల్లో చర్చి 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు నీరటి రాజ్ కుమార్ ప్రధాన కార్యదర్శి గర్వంద శేఖర్ గౌడ్ సలహాదారు చిందం తిరుపతి ముల్క రాజేశం కోశాధికారి గంగుల కొమురెల్లి ఉపాధ్యక్షులు చెట్ల రాజు గొల్లపల్లి రామచంద్రం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి నాయకులు కడారి తిరుపతి పూసల తిరుపతి మందపల్లి అంజయ్య బొడ్డు రమేష్ చెట్ల కిషన్ చాట్ల విజయభాస్కర్ కొండ రాములు గౌడ్ టిఆర్ఎస్ నాయకులు సాయి ని రవీందర్ రాజశేఖర్ గౌడ్ ఇరుగు రాల అజయ్ పెద్ది బీరయ్య పలుమార్ అంజయ్య కూన కుమార్ పిట్టల కరుణాకర్ గురుజల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం03నవంబర్2025

# మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



జగిత్యాల జిల్లా నవంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల రూరల్‌మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా అరిగెల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా విజయ్ కుమార్, క్యాషియర్ గా చిత్తారి శంకర్, రైటర్ గా మారిశెట్టి సతీష్ లను ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా అరిగెల బ్రదర్స్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. శ్రీకాంత్ మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నిర్వాహకులు చిత్తాని శ్రీనివాస్, మారిశెట్టి లక్ష్మణ్. బండారి ప్రభాకర్ మరియు కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొన్న దేవలమ్మ నాగవరం ప్రజలు




చౌటుప్పల్‌బీ(ప్రజా గొంతుకబ్ న్యూస్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తలపెట్టిన ఉచిత కంటి వైద్య శిబిరానికి తరలి వెళ్లిన దేవలమ్మ నాగవరం గ్రామ పెద్దలు వృద్ధులు ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొమ్మ మైసయ్య,కాంగ్రెస్ పార్టీ నాయకులు వరకాంతం జంగారెడ్డి,సురుగు శ్రీనివాస్,ఊదరి రమేష్ బొమ్మ రాములు,బొమ్మ తిరుమల్ ఆశ వర్కర్ వడ్డేపల్లి యశోద,గ్రామ పంచాయతీ సిబ్బంది చీమర్ల గాలయ్య మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# నవతరం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



ప్రజా గొంతుక న్యూస్ //మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఎర్రుపాలెం మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన కూరపాటి మైనర్ బాబు ఇటీవల పక్షవాతం తో బాధపడుతూ హాస్పిటల్ లో చేరి వైద్యం తీసుకున్న సందర్భంగా వారి వైద్య ఖర్చుల నిమిత్తం నవతరం ఆధ్వర్యంలో 11500 రూపాయలు సేకరించి ఈరోజు తక్కెళ్ళపాడు గ్రామంలో వారి గృహమునందు వారికి అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నవతారం గౌరవ అధ్యక్షులు దోమందుల సామేలు అధ్యక్షులు కోటా లోకేష్ ప్రధాన కార్యదర్శి మేకల రమేష్ ఉపాధ్యక్షులు గద్దల శ్రీనివాసరావు ట్రెజరర్ సగుర్తి ముత్యాల రావు కూరపాటి కోటి కూరపాటి ప్రభాకర్ కూరపాటి సునీల్ తదితర గ్రామ పెద్దలు పాల్గొన్నారు




# ఓబుల వెంకట కృష్ణారెడ్డి కావ్య ఆధ్వర్యంలో మానసిక దివ్యాంగులకు అన్న వితరణ

ప్రజా గొంతుక న్యూస్ మధిర //ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామ వాస్తవ్యులు ఓబుల ప్రతాపరెడ్డి – నాగమణి దంపతుల కుమారుడు వెంకట కృష్ణారెడ్డి కుమార్తె కావ్య ల ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా సేవాసదనము మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం నందు అన్న వితరణ చేసినారు. ఈ సందర్భంగా సేవాసదనము నిర్వాహకురాలు నల్లపు స్వర్ణలత మాట్లాడుతూ ప్రతాప్ రెడ్డి మీరు మీ కుటుంబ సభ్యులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మీ పిల్లలు వెంకటకృష్ణారెడ్డి మరియు కావ్య వారు చదువుతున్న చదువులో ఉన్నత స్థాయికి ఎదగాలని మానసిక దివ్యాంగ పిల్లల తరపున దేవునికి ప్రార్థిస్తున్నాము.ప్రతాప్ రెడ్డి నాగమణి మీరు మీ కుటుంబ సభ్యులు మానసిక దివ్యాంగ పిల్లలకు అన్న వితరణ చేసినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదములు కృతజ్ఞతలు.మదర్ థెరిస్సా సేవాసదనం మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం మధిర.

# భయభ్రాంతులకి గురైన మణుగూరు పట్టణం కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు వర్గాల సమస్య ఈరోజు పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/2 పినపాక నియోజకవర్గం లోని మణుగూరు పట్టణంలో చోటుచేసుకున్న దహన కాండను తీవ్రంగా వ్యతిరేకించినబిజెపి మండల అధ్యక్షుడు లింగంపల్లి రమేష్ ఇప్పటివరకు పినపాక నియోజకవర్గం లో ఎలాంటి రాజకీయ తగాదాలు లేకుండా కలిసిమెలిసి రాజకీయ పక్షాల నాయకులు ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గాన్ని కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీలు ప్రజలను భయఆందోళనలకు గురి చేస్తున్నారు కాంగ్రెస్ పార్టీ చేసిన దుందుకూడు చర్య కారణంగా ఈరోజు మణుగూరు లో 144 సెక్షన్ విధించడం జరిగింది దీనికి కారకులు ఎవరు పార్టీ కార్యాలయాలకు సంబంధించి ఎలాంటి విభేదాలు ఉన్న పరిష్కరించుకొనుటకు పోలీసు వారు మరియు న్యాయస్థానాలు ఉన్నాయి మన భారత రాజ్యాంగం శాంతియుతంగా నిరసన తెలియజేసుకునే హక్కును కూడా భారత రాజ్యాంగం ద్వారా మనకు ప్రసాదించడం జరిగింది కానీ ఈరోజు కాంగ్రెస్ నాయకులు టిఆర్ఎస్ కార్యాలయం పై చేసిన దాడిలో గుండాల దాడిగా ప్రజలందరూ చూస్తున్నారు మీ కార్యాలయం అయితే శాంతియుతంగా మీరు ప్రవేశించే హక్కు మీకు ఉంటుంది కానీ రౌడీలాగా నిప్పు పెట్టడం అనేది ఈ సమాజం అంత కూడా ముక్తకంఠంతో వ్యతిరేకిస్తుంది భవిష్యత్తులో కొత్తతరం నాయకులకు మీరు నేర్పించే రాజకీయ విలువలు ఇవేనా అని కాంగ్రెస్ పార్టీని ప్రజలు నిలదీసే పరిస్థితి వస్తుందని లింగంపల్లి రమేష్ గారు హెచ్చరించడం జరిగింది ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు రూపకల్పన చేసిన ఏ ఒక్కరిని వదిలిపెట్టొద్దని పోలీసు వారిని కోరడమైనది



# మహేశ్వరం నుంచి జూబ్లీహిల్స్ కు హస్తం నేతలు.

నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ అభివృద్ధికి మలుపు బీఆర్ఎస్%-%బీజేపీలపై కేఎల్ఆర్ ఆగ్రహం. (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం నవంబర్ 02:)జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం కోసం మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్న లక్ష్మారెడ్డి నేతృత్వంలో ప్రచారం జోరుగా సాగుతోంది.కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డికి బహుమతి ఇవ్వాలని కేఎల్ఆర్ పిలుపునిచ్చారు.డివిజన్, బూత్ వారీగా హస్తం నేతలకు బాధ్యతలు అప్పగించి ఇంటింటి ప్రచారం ప్రారంభమైంది. యువజన కాంగ్రెస్,మహిళ నేతలు కూడా విస్తృతంగా పాల్గొంటున్నారు.బీజేపీకి డిపాజిట్ గల్లంతు ఖాయమని కేఎల్ఆర్ వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ నేతలు సెంటిమెంట్ రాజకీయాలతో ఓటర్లను మోసం చేస్తున్నారని విమర్శించారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ చేతులలోనే సాధ్యమని కేఎల్ఆర్ స్పష్టం చేశారు.గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో చెరువులు,పార్కులు కబ్జా చేసి నగరాన్ని నాశనం చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# నల్గొండ వీటి కాలనీలో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం





నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:02 కార్తీక మాసం సందర్భంగా ఆదివారం స్థానిక గిరికభావి గూడెం వద్ద ఉన్న వైదిక యోగ ఆరోగ్య కేంద్రం ఆశ్రమంలో ఉసిరి చెట్టు వద్ద సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా నిర్వహించారు. సుబ్రహ్మణ్య శాస్త్రి ఆధ్వర్యంలో వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వనభోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో చొక్కారపు మాధవి, రమాదేవి, నిర్మల,ప్రీతీ, పద్మ, సాయి శ్రీ, వెన్నెల, పద్మావతి,రాధిక, సుజాత, చొక్కారపు వెంకటేశ్వర్లు, ఏచూరి ద్రోన్ కుమార్, మిర్యాల దేవేందర్, వినోద్, కరుణాకర్ గురూజీ, భూపాల్ రెడ్డి, నవీన్, మమతా, భవాని, కవిత తదితరులు పాల్గొన్నారువీటి కాలనీలో.. కార్తిక సందర్భంగా వీటి కాలనీలో సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో తేలు కుంట్ల శ్రీనివాస్, రచన,బండారు ప్రసాద్, భావన శ్రీనివాసరావు, లవ కుమార్, సంతోష్, డాక్టర్ కజం సందీప్ కుమార్, మధుసూదన్ రెడ్డి, ఆలంపల్లి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు



# గ్రేట్ మ్యాన్ ఆఫ్ ద ఇండియా బాలా సాహెబ్

జగిత్యాల జిల్లా నవంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రం లో ప్రతి ఆదివారం ఆవుల సత్యం మాజీ వైస్ ఎంపీపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ నామస్మరణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రేవెల్ల రవీందర్ బంసెఫ్ జిల్లా అధ్యక్షుడు గొల్లపెల్లి మండలంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల,వేసి నివాళ్లు అర్పించరు. అంబేద్కర్ కీర్తిని ప్రతి భారత పౌరుడు స్మరించుకోవాలని మండల కేంద్రంలోను ప్రతి ఆదివారం జరిగె అంబేద్కర్ నామస్మరణ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన రెవెల్లి రవీందర్ బంసెఫ్ జిల్లా అధ్యక్షులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి కార్య క్రమాన్నీ ప్రారంభించారు ఈ కార్యక్రమంలో భారత రాజ్యాంగ పీఠికను సబ్యులు అందరి చేత చదివి వినిపించారు. వారు మాట్లాడుతూ రాజ్యాంగ పీఠికను ప్రతి ఒక్కరు చదవాలని దాన్ని అర్థం చేసుకోవాలని,పాటించాలని సూచించారు. రాజ్యాంగ పీఠిక భారత రాజ్యాంగానికి ఆత్మ వంటిదని అంబేద్కర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దలతో పాటు పిల్లలందరూ పాల్గొనే విధంగా పెద్దలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ వాదులు ఆవుల సత్యం కి అభినందనలు తెలిపారు.హాజరైన బహుజనులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమలో కొండ్రా తిరుపతి అధ్యాపకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కంపెల్లి హనుమండ్లు,కచ్చు కొమురయ్య,అడ్వాకెట్ చిర్ర దిలీప్, బలవత్తుల కిషన్ తాజా మాజీ సర్పంచ్,మారం రాజశేఖర్, తాజా మాజీ ఉపసర్పంచ్ శాలివాహన కుమ్మరి సంఘం మండల అధ్యక్షుడు సిరికొండ తిరుపతి,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు చెవులమద్ది సంతోష్, రజక సంఘం అధ్యక్షులు కలకోట సత్యం, పర్లపెల్లి నరేందర్, చెవులమద్ది గంగాధర్, జంగిలి ఎల్లయ్య, జైరిపోతుల నరేష్, ఎరవేణి కన్ను,భోజనపు శ్రీనివాస్, రాజలింగు, గంగయ్య, దావుల రాకేష్ కుమార్, సరసాని అనిల్ రెడ్డి,గంగాధర మధుసూదన్, తూర్పాటి అంజి, జంగిలి శ్రీనివాస్, కొండయ్య,రాజలింగు,అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఉద్యోగ విరమణ చేసిన నలమాస వెంకన్నను సన్మానించిన గౌడ సంఘం నాయకులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/2 సారపాక ఐటీసీ పిఎస్పీడీ సంస్థలు గత 42 సంవత్సరాలుగా వివిధ హెూదాలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన నలమాస వెంకన్నను ఆదివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో శాలువా కప్పి ఘనంగా సన్మానించి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా గౌడ్ సంఘం నాయకులు మాట్లాడుతూ వెంకన్న కల్మషం లేకుండా అందరిని కలుపుకొని పోయే వ్యక్తిని ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు ఆ భద్రాద్రి రామయ్య వెంకన్నకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాం అన్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కేశగాని శ్రీనివాస్ గౌడ్ బ్రహ్మం గౌడ్ సతీష్ గౌడ్ రామకృష్ణ గౌడ్ విజయ్ గౌడ్ ప్రదీప్ గౌడ్ కార్తీక్ గౌడ్ యుగేందర్ గౌడ్ రాంప్రసాద్ గౌడ్ వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎన్ సీ ఎం ఫౌండేషన్ చైర్మన్....నల్లగొండ ఆంజనేయులు



నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:02 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పేరూరు గ్రామ వాస్తవ్యులు అయినటువంటి ఎడవల్లి చిన్న మల్లయ్య రెండవ కుమారుడు ఎడవల్లి రామకృష్ణ వివాహం జరిగింది కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు వాళ్ళ స్వగ్రామానికి విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో, సురేష్, కిరణ్, కళ్యాణ్,సాయి, రాజేష్,పరమేష్, రామకృష్ణ,మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

# ఏఐఎంఐఎం పార్టీ బలోపేతానికి నల్లగొండలో బూత్ స్థాయి మెంబర్షిప్ కార్యక్రమానికి శ్రీకారం..



ముఖ్య అతిథిగా ఉప్పుగూడ కార్పొరేటర్ సమద్ బిన్ అబ్దాద్ హాజరు..నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:02 ఏఐఎంఐఎం పార్టీ బలోపేతానికి నల్లగొండలో బూత్ స్థాయి మెంబర్షిప్ కార్యక్రమానికి శ్రీకారం..ముఖ్య అతిథిగా ఉప్పుగూడ కార్పొరేటర్ సమద్ బిన్ అబ్దాద్ హాజరు..వారితోపాటు %ూఎఐఎఐ% నల్లగొండ ఇన్చార్జ్ సయ్యద్ అలీమ్, సయ్యద్ అనస్ సమక్షంలో కార్యక్రమం...అతిథులను శాలువాలు పూల మాలలతో నల్లగొండ ఏఐఎంఐఎం నాయకులు ఘన స్వాగతం... జాతీయ అధ్యక్షులు అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాలతో నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేట, కోదాడ, ఖమ్మం జిల్లాల్లో మెంబర్షిప్ కార్యక్రమానికి శ్రీకారం... ఓవైసీ ముస్లింల హక్కుల కోసం చేస్తున్న పోరాటం గర్వకారణం...పట్టణ మైనారిటీల సమస్యలపై జిల్లా అధ్యక్షుడు రజియుద్దీన్ అడ్వకేట్, పట్టణ అధ్యక్షుడు రఫీ ఉద్దీన్ హాజీ నేతృత్వంలో సమీక్షా సమావేశం..పాల్గొన్న పట్టణ ఏఐఎంఐఎం నాయకులు, కార్యకర్తలు...

# బీఆర్ఎస్ పార్టీలో మాజీ కార్పొరేటర్ చేరిక



శేరిలింగంపల్లి ప్రతినిధి, నవంబర్ 02 (ప్రజాగొంతుక) : చందానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతా రెడ్డి ఆదివారం తన అనుచరులతో కలిసి తెలంగాణ భవన్ కు వెళ్లి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ బొబ్బ నవతా రెడ్డికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఇటీవలే ఆమె బీజేపీ ప్రాథమిక సభ్యత్వానికి, జిల్లా కార్యదర్శి పదవికి రాజీనామా చేశారు. తన సొంత గూటికి చేరిన సందర్భంగా నవతా రెడ్డి మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఇతర పార్టీ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరేందుకు ఆసక్తి కనబరుస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేయడమే తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చలికాలం లో హై బీపీ పేషెంట్లు అప్రమత్తంగా ఉండాలి




ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ మండల కేంద్రంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బీపీ షుగర్ ప్రత్యేక 62వ క్యాంపు విజయవంతం ప్రముఖ బీపీ, షుగర్, జనరల్ వైద్యులు టీ పవన్ కుమార్ దుర్గా విరించి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత ప్రముఖ క్లినికల్ కార్డియాలజిస్ట్ కిరణ్ కుమార్ గుదికొండచలికాలంలో హైబీపీ పేషెంట్లు అప్రమత్తంగా ప్రముఖ బీపీ షుగర్ జనరల్ వైద్య నిపుణులు టి పవన్ కుమార్ దుర్గా విరించి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత ప్రముఖ క్లినికల్ కార్డియాలజిస్ట్ కిరణ్ కుమార్ గుదికొండ లు అన్నారు. మండల కేంద్రంలో ప్రతినెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి ప్రకాష్ రావు జ్ఞాపకార్థం బీపీ షుగర్ 62 వ ప్రత్యేక క్యాంపు ఆదివారం విజయవంతమైంది. ఈ సందర్భంగా ప్రముఖ వైద్యులు టి పవన్ కుమార్ కిరణ్ కుమార్, కిరణ్ కుమార్ గుదిగొండ లు మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో హైబీపీ అనేది చాలా మందికి వస్తోందనీ ఒకప్పుడు కేవలం వయస్సు మీద పడిన వాళ్లకే వచ్చేదనీ అన్నారు. కానీ ఇప్పుడు యుక్త వయస్సులో ఉన్నవారు కూడా హైబీపీ బారిన పడుతున్నారనీ అన్నారు. ఇందుకు ఒత్తిడే ప్రధాన కారణమని తెలుస్తోందని, దీని వల్ల చాలా మందికి గుండె జబ్బులతోపాటు హార్ట్ ఎటాక్‌లు వస్తున్నాయన్నారు. దీంతో యుక్త వయస్సులోనే ప్రాణాలను కోల్పోతున్నారనీ, కనుక ఎవరికైనా హైబీపీ ఉంటే అసలు నిర్లక్ష్యం చేయకూడదనీ అన్నారు. ఇక పలు అధ్యయనాల ప్రకారం చలికాలంలో హార్ట్ ఎటాక్‌లు ఎక్కువగా వస్తాయని తేలిందని ఈ సీజన్‌లో రక్త ప్రసరణ సరిగ్గా ఉండదనీ తెలిపారు. దీంతో బీపీ పెరుగుతుంది. ఫలితంగా హార్ట్ ఎటాక్ వచ్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కనుక చలి కాలంలో ప్రతి ఒక్కరూ తమ గుండె ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాల్సి ఉంటుదని అన్నారు. శీతాకాలంలో శరీరంపై చల్లటి వాతావరణం ఎఫెక్ట్ పడు తుందని శరీరానికి తగినంత రక్త సరఫరా చేసేందుకు, వెచ్చదనంగా ఉచ్చేందుకు గుండెకు పనిపెరుగుతుందనీ తెలిపారు. దీంతో గుండె కండరాలకు ఆక్సిజన్ పోషకాల సరఫరా తగ్గుతుందనీ, దీని వల్ల బ్లడ్ ప్రెజర్ అధికమవడం రక్తం గడ్డకట్టే ప్రమాదం పెరుగు తుందనీ తెలిపారు. ఛాతినొప్పి, శ్వా స తీసుకోవడంలో ఇబ్బంది ఎగువశరీర ప్రాంతాల్లో నొప్పి వికారం, వాంతులు కళ్లుతిర గడం చల్లని చెమట వంటి లక్షణాలు కన్పిస్తే వైద్యులను సంప్ర దించాలనీ బిపి షుగర్ పేషంట్లతో పాటు మాంసం తినేవారు మద్యం అధికంగా సేవించేవారు యేడాది ఒక్కసారి ఈసిజీ, 2డి ఇకో టిఎంటీ, లిపిడ్ ప్రొఫైల్ హెచ్బిఏ1సి పరీక్షలు చేయించు కోవాలనీ కోరారు. తప్పనిసరిగా వైద్యుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. ఈ క్యాంపు లో పేషంట్లకు, బీపీ, షుగర్ ఈసీజీ, టుడి ఈకో తదితర పరీక్షలను నిర్వహించి వైద్యులు టి పవన్ కుమార్ కిరణ్ కుమార్ గుదిగొండ వైద్య సేవ అందించారు. క్యాంపులో మందులను బతినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆర్ఎంపీడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, సిపిఐ నాయకులు ఏలూరి పూర్ణచంద్ర రావు, మాతంగి శ్రీనివాసరావు, ఆకెన పవన్, సిపిఎం నాయకులు షేక్ నజీర్, క్యాంపు సహాయకులు యంగల గిరి, గోపి, తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగ డాక్టర్ వాసిరెడ్డి రామనాధం జన్మదిన వేడుకలు.

శుభాకాంక్షలు తెలిపిన బోనకల్ తెదేపా మండల కమిటీ....... ప్రజా గొంతుక న్యూస్ బోనకల్//ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ బోనకల్ : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్, మధిర నియోజకవర్గం ఇంచార్జ్, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజా వైద్యశాల స్థాపించి 50 సంవత్సరాల నుండి వైద్య సేవలు అందిస్తున్న సీనియర్ వైద్యులు, డాక్టర్ వాసిరెడ్డి రామనాథం 85వ జన్మదిన వేడుకలు మధిర పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కార్యకర్తలు నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం శ్రేణులు డాక్టర్ వాసిరెడ్డి రామనాధం కు శుభాకాంక్షలు తెలిపారు. బోనకల్ మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కమిటీ వాసిరెడ్డి రామనాథంను శాలువాతో సత్కరించి పూల బొకేనందించి, శుభాకాంక్షలు తెలిపారు. వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు మరింత సేవ చేయాలని, కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు జిల్లా నాయకులు బాగా రమేష్,నందమూరి సత్యనారాయణ మైనేని రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి కొంగర జగన్మోహన్రావు, మండల ఉపాధ్యక్షుడు మరీదు బరకయ్య, మండల నాయకులు రావూరి మంగయ్య యనమద్ది యాదయ్య, కంచేటి వెంకటేశ్వర్లు, మామిళ్ళ నరసింహారావు, పారా వెంకటేశ్వరరావు, మంద సురేందర్, దుగ్గీ భద్రయ్య, పంది వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.



# సీనియర్ జర్నలిస్టు తేనెకు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ కార్తిక మాస వన సమారాధన కార్యక్రమం ఆదివారం మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధన మహెూత్సవంలో సీనియర్ జర్నలిస్టు తేనె వెంకటేశ్వర్లను ఆర్యవైశ్య సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 30 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో ఎన్నో సమస్యలపై తన కలంతో గళం విప్పిన జర్నలిస్ట్ అంటూ వారి ప్రశంసలు కురిపించారు.ప్రతి ఏడాది మండల స్థాయిలో నవ తెలంగాణ జనవరి సింగిల్ క్యాలెండర్ తీసుకొస్తున్న సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో సన్మానం. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు పసుమర్తి సీతారామచందర్ మండల అధ్యక్షుడు చెడే వెంకటేశ్వరరావు మండల కార్యదర్శి గుర్రం పూర్ణచంద్రరావు నాయకులు చన్నా సుధీర్ కుమార్ చన్నా భాను రంగా జనార్దన్ రావు కలవల వెంకటలక్ష్మీనారాయణ బచ్చు వెంకటేశ్వర్లు పల్లపోతుల వెంకట గోపాలరావు తెల్లాకుల శ్రీనివాసరావు, వెచ్చ సీతారాములు, పల్ల పోతుల రేవతి తెల్లాకుల రజిని మండలంలోని పత్రికా విలేకరులు రవికుమార్,బ్రహ్మం,వేలాద్రి,సత్యనందం,గౌతం,బడే, మదార్ సాహెబ్,ముఖేష్ భూక్య శ్రీను రాజశేఖర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆశయం శాశ్వతం - లక్ష్యం తాత్కాలికం -ఆచరణ కీలకం



పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు... ప్రజా గొంతుక న్యూస్ బోనకల్// ప్రతినిధి అంతోటి రవి ప్రసాద్ ఆశయం శాశ్వతం, లక్ష్యం తాత్కాలికం కాగా ఆచరణ కీలకం అని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్ లో ఆశయం -లక్ష్యం- ఆచరణ అనే అంశంపై క్లాస్ బోధించారు. స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. మనుషులందరికీ ఆశయం శాశ్వతం, సమానం అని పల్లా కొండలరావు అన్నారు. ప్రకృతిని ప్రజలను కాపాడుకోవడమే ఈ ప్రపంచంలో అత్యుత్తమ ఆశయమన్నారు. ఆశయానికి ప్రయాణం మాత్రమే ఉంటుంది తప్ప గమ్యం ఉండదన్నారు. ఎప్పటికప్పుడు మెరుగైన సమాజం నిర్మించుకోవడం అంతరాలు అసమానతలు,పీడన, దోపిడి, ఆధిపత్యం తొలగించుకునేలా ప్రజల్లో చైతన్యం పెంచేలా స్టడీ సర్కిల్ సభ్యులు కృషి చేయాలని కోరారు. ప్రకృతిని ప్రజలను కాపాడేందుకు ఉపయోగపడే వివిధ అంశాలపై చర్చించడం, క్లాసులను బోధించే టీచర్లను తయారుచేయడం లక్ష్యంగా పెట్టుకుని పని విభజన చేసుకుని లక్ష్య సాధన దిశగా ఆచరణ ఉండేలా ప్లాన్ చేసుకోవాలన్నారు. పని విభజనలో భాగంగా ఈరోజు నేనేం చేయాలి అనేది వర్క్ ఎక్స్పీరియన్స్ డైరీ వ్రాయడం అలవాటు చేసుకోవాలన్నారు. ఆశ ఆకాశంలో పని పాతాళంలో ఉంటే ఏ లక్ష్యం సాధించలేమన్నారు. లక్ష్య సాధనలో ఆచరణే కీలకమన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత బాధ్యతతో పని చేసి సమిష్టిగా శ్రమిస్తే లక్ష్యం సాధించడం తేలిక అవుతుందన్నారు. లక్ష్యం తాత్కాలికం, మధ్యంతరం , దీర్ఘకాలికం అనేవిగానూ వ్యక్తిగత, సమిష్టి లక్ష్యాలుగా ఉంటుంటాయనీ అయితే అంతిమంగా ఏ లక్ష్యమైనా ఆశయానికి లోబడి ఉండాలన్నారు. సిపిఎం మండల కార్యదర్శి కిలారు సురేష్, వ్యవసాయ కార్మిక సంఘం మధిర డివిజన్ అధ్యక్షుడు బంధం శ్రీనివాసరావు, ఐద్వా మధిర డివిజన్ అధ్యక్షురాలు జొన్నలగడ్డ సునీత, గండు సైదులు, మురళీ, ఉప్పర శ్రీను, బూర్గుల అప్పాచారి చలమల హరికిషన్ రావు గుగులోతు నరేష్ ఏసుపోగు బాబు రామారావు బిళ్ళా విశ్వనాధం తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం03నవంబర్2025

# మణుగూరు బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై జరిగిన దాడి ఘటన పై తీవ్రంగా ఖండించిన. బిఆర్ఎస్పార్టీ అశ్వాపురం మం" నాయకులు.



ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల ప్రజా గొంతుక న్యూస్ నవంబర్/2 బిఆర్ఎస్పార్టీ కార్యాలయం నందు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు . పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు మణుగూరు మండల కేంద్రంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలియజేసి .ప్రస్ మీట్ నిర్వహించిన అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కోడి అమరేందర్ యాదవ్ . ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ.బీఆర్ఎస్ కార్యాలయంపై పక్కా ప్రణాళిక తోనే ప్రభుత్వ పెద్దల అండతోనే స్థానిక ఎమ్మెల్యే పాయం ప్రోత్సాహం తోనే ఈ దాడి జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకత్వానికి ఈ దాడి అద్దం పడుతుంది.ఇది ప్రజాపాలన ఇది ప్రజా పాలన కాదు రాక్షస పాలన పార్టీ కార్యాలయంలో ఉన్న కార్యకర్తల మీద అమానుషమైన దాడి..ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను,కొత్తగూడెం ను కాంగ్రెస్ ప్రభుత్వం హత్య రాజకీయాలకు, అరాచకాలకు అడ్డా చేసింది.పొంగులేటి, బట్టి, తుమ్మల ముగ్గురు మంత్రులు ఖమ్మం ను మూడు ముక్కలాట ఆడుతూ, ఆగం పట్టిస్తున్నారు.10 ఏళ్లు పచ్చగా ఉన్న ఉమ్మడి ఖమ్మం జిల్లాను రక్త శిక్తం చేయడమే ప్రజా పాలన లక్ష్యమా? నిజంగా ఈ దాడి ప్రభుత్వ కనుసన్నల్లో జరగకపోతే తక్షణమే దాడిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులను అరెస్ట్ చేసి, కేసు నమోదు చేసి జైల్లో వేయాలి.గెలుపు ఓటములనేది సహజం ఈరోజు మీ ప్రభుత్వం అధికారంలో ఉండి ఉండవచ్చు, రేపటి రోజున మా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది.ఈ సంస్కృతిని మీ నుంచే మేము నేర్చుకోవాల్సి వస్తుందేమో ఒకవేళ అదే గనక జరిగితే మీ పరిస్థితి ఏంటి అనేది గుర్తుంచుకోండి. మీరే ఈ సంస్కృతిని ప్రోత్సహించుతున్నారు.తస్మాత్ జాగ్రత్త కాంగ్రెస్ నాయకులార అని హెచ్చరించారు.మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,సీనియర్ నాయకులు దైదా నారాయణరెడ్డి,కందుల కృష్ణార్జునరావ్,సుదిరెడ్డి గోపిరెడ్డి,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెన్న అశోక్ కుమార్,నేలపట్ల సత్యనారాయణ రెడ్డి,నక్కన బోయిన పాపారావు,చిలక వెంకటరామయ్య,మాజీ ఎంపీటీసీ కొమరం చిట్టెమ్మ,యువజన అధ్యక్షులు గద్దాల రామకృష్ణ,మాజీ సర్పంచ్,ఉపసర్పంచ్లు, ఎస్సీ, ఎస్టి. బిసి ,మైనారిటీ,మహిళా నాయకులు యువజన నాయకులు,అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మినిస్టర్ శ్రీధర్ బాబు తో కలిసి జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న తుంగతుర్తి రవి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ నేపథ్యంలో ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వజ్రేష్ యాదవ్, మేడ్చల్ వ్యవసాయ కమిటీ చైర్మన్ నర్సింహులు యాదవ్,బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, బీ బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, అలాగే వివిధ మున్సిపల్ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జైపాల్ రెడ్డి,సాయిపేట శ్రీనివాస్, వెంకటేశం, ముప్పు రామారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల తో కలిసిజూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ విజయం కోసం స్థానిక నేతలతో కలిసి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ప్రజలకు అభివృద్ధి పనులను చూపగలిగేది కేవలం కాంగ్రెస్ పార్టీనే అని, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉన్న అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.నవీన్ యాదవ్ విజయాన్ని సాధించి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేయడం తమ లక్ష్యమని పార్టీ నాయకులు తెలిపారు. ప్రజల్లో విశేష స్పందన లభిస్తున్నదని, ఈ ఎలక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాధిస్తారని వారు నమ్మకం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగాచారి, పాండురంగారెడ్డి, సోమయ్య, సతీష్, మహేష్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కవిత శీర్షిక (9)

వర్షం ఈ విశ్వంలోసంస్థ జీవరాసులకు గంగమ్మ తల్లియే జీవనాధారం!!

జూన్ మాసంలో కోయిల కూత కూసినప్పుడు మనవుల గుండెలో ఆనంద జల్లు!!

ఏడాదికి నాలుగు మాసాలలో ఆకాశం నుండి అంబరంగా కురిసే నా వాన జల్లులకు రైతన్నలు బంగారు పసిడి పంటలు పండించుకునిరి!!

ఆకాశము నుండి అంబరంగా కురిసే నా వానజల్లులకు భూమి మీద సముద్రాలు చెరువులు బావులు కాలువలు కుంటలు చూపరులకు కనువిందు!!

ఆకాశము నుండి ధారలై కురిసిన నా గంగమ్మ తల్లి లో వివిధ పక్షులు నీటి దారల్లో జలకములు ఆడుతూ నాట్యం చేసెను!!

ఈ విశ్వ ప్రపంచానికి నా గంగమ్మ తల్లి పంచ అమృతం!!

–కవిత రచన :బంట్రోతు రామాంజనేయులు ఎం ఏ,ఎంఏ, బి.ఎడ్ సద్దలోనిపల్లి గ్రామం, మల్దకల్ మం, జోగులాంబ గద్వాలజిల్లా

# అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి మర్రిగూడ మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలేమల్లయ్య నవంబర్ 2, మర్రిగూడ):మర్రిగూడమండలం లో అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని వారికి ఎకరానికి 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలన్నారు . తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వరి రైతుల పంటలు తడిసి ముద్దయి రైతుల కష్టార్జిత పంట నష్టపోతున్నదని మర్రిగూడ మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్నప్రభుత్వం డిమాండ్ చేశారు . మర్రిగూడ మండలం అన్ని గ్రామాలలోపంట పరిశీలనకు వెళ్లిన తె.దే.పా,మండల కమిటీ బృందం పరిశీలించిన సందర్భంగా వారు మాట్లాడుతూరైతులు తమ రక్తం చెమటతో పండించిన వరి ధాన్యం తడిసి ముద్దయిందని తెలిపారు. సరైన వసతులు, భూమి సదుపాయాలు లేక“తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం తిరస్కరించడం అన్యాయం.రైతుల పక్షాన ప్రభుత్వం నిలబడి వెంటనే ఆ ధాన్యాన్ని కొనుగోలు చేయాలి.మెచ్యూర్ పేరుతో వారాల తరబడి రైతులను కేంద్రాల్లో వేధించడం సరికాదని సరికాదని, అన్నారు.తేమ శాతాన్ని పెంచి తడిసిన ధాన్యాన్ని సడలింపుతో కొనుగోలు చేయాలని,రైతులకు కనీసం పంట నష్టపరిహారం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు తమ జీవితాధారం అయిన పంటను రక్షించుకోలేని పరిస్థితి నెలకొంది.ప్రభుత్వం తక్షణమే ముందుకు వచ్చి నష్టపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.లేనిపక్షంలో రైతులు నిరసనలకు దిగే పరిస్థితి వస్తుంది,అని అన్నారు. తక్షణమే అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకునే అండగా నిలబడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, తె.రా.పా మర్రిగూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోలే మల్లయ్య, గొల్లపూడి చిన్న, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీరాములు, ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు వీరమల్ల మల్లేష్, సత్తయ్య,అంజయ్య సత్యనారాయణ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాల్ రెడ్డి కితాను కట్టుకుంటున్న ఇందిరమ్మ ఇంటిని చూపిస్తూ మురిసిపోయిన బుర్ర రాములమ్మ



తాను నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటికి రాజ్ గోపాల్ రెడ్డి ని తీసుకెళ్లిన రాములమ్మ

చౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి వెళ్లిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి అనుకోని అతిది ఎదురోచ్చి మరి తన ఇంటికి తీసుకెళ్ళింది.మొదటి విడత జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన బుర్ర రాములమ్మ తనకున్న స్థలంలో ఇంటిని నిర్మించుకుంటుంది. ఇప్పటికే మూడు విడతలుగా 400000 రూపాయలు రాములమ్మకు ప్రభుత్వం నుండి అందాయి.ఇంటినిర్మాణ పనులు కొన సాగుతున్నాయి. తాను మీ వల్లే ఇల్లు కట్టుకుంటున్నానని నా ఇంటికి మీరు రావాలని ఆనందంతో ఆత్మీయతతో అభిమానంతో పిలిచింది రాములమ్మ పిలవగానే క్షణం ఆలస్యం చేయకుండానిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటికి వెళ్లి ఇంటిని పరిశీలించి, ఎన్ని బిల్లులు వచ్చాయి ఎంత ఖర్చయిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు.మీరు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించకపోతే నేను సొంత ఇల్లు కట్టుకోలేక పోయేదానినని మీ వల్లే ఈరోజు ఇల్లు కట్టుకుంటున్నారని మురిసిపోయింది. రాములమ్మ మురిసిపోతూ చెబుతున్న మాటలు విన్న రాజగోపాల్ రెడ్డి మీ ఇంటి నిర్మాణం పూర్తవడానికి రెండు లక్షలు పంపిస్తానని మాట ఇచ్చాడు. అక్కడే ఉన్న స్థానిక నాయకులను రాములమ్మ ఇల్లు పూర్తయ్యే వరకు చూడాలని అదేశించారు.వారి వెంట స్థానిక నాయకులు మాచర్ల సంతోష్ కుమార్ తోపాటు జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరిపుట్టినరోజు వేడుకలు





శేరిలింగంపల్లి ప్రతినిది, నవంబర్ 02 (ప్రజాగొంతుక) : త్రివేణి స్కూల్ విద్యాసంస్థల డైరెక్టర్ ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, డా.గొల్లపూడి వీరేంద్ర చౌదరి, పుట్టినరోజు వేడుకలు మియాపూర్ లోని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. అయ్యప్ప మాలలో ఉన్న డా. వీరేంద్ర చౌదరి, విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉల్లాసంగా పుచ్చకాయతో చేసిన ప్రత్యేక కేక్‌ను. కట్ చేసి క వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా డా.వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ రైతన్నలకు సహాయం చేయడం అనేది తమ విద్యాసంస్థ యొక్క సామాజిక బాధ్యతగా భావిస్తామని, ఈ గొప్ప సేవా కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు భాగస్వామ్యం కావడం తమకు ఎంతో గర్వకారణమని తెలియజేశారు. ఈ పుట్టినరోజు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా డా.వీరేంద్ర చౌదరి ప్రేరణతో, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ల మండలి, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు కలిసి సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. రైతుల సహాయార్థం నిధుల సేకరణ కార్యక్రమం ద్వారా అసాధారణంగా ? 1,00,116/- (ఒక లక్షా నూట పదహారు రూపాయలు) సేకరించారు. ప్రతి సంవత్సరం లాగే, సేకరించిన ఈ మొత్తాన్ని తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని కలిసి, వారి ద్వారా రైతులకు అందజేయనున్నట్లు స్కూల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్స్ సెంట్రల్ టీమ్, జోనల్ టీమ్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, డైరెక్టర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# బోరబండ డివిజన్లో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రచారం

కారు గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటి ప్రచారముచౌటుప్పల్:(ప్రజా గొంతుక న్యూస్)



బోరబండ డివిజన్లో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత ని భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి బిఆర్ఎస్ పార్టీ విజయానికి మద్దతు కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అరాచకాలు,అవినీతి, ప్రజలను మోసం చేసిన వాగ్దానాలు గురించి ప్రజలకు వివరించారు.బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న సమయంలో ప్రజల అభివృద్ధి కోసం చేపట్టిన సంస్కరణలు, సంక్షేమ పథకాలు గుర్తుచేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుతమైన శైలిలో తీసుకెళ్లిన కేసీఆర్ కృషి మరియు కారు గుర్తు పాలనలో వచ్చిన అభివృద్ధిను ప్రజలకు గుర్తు చేశారు.రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటు వేయాలని ఆయన ప్రజలను కోరారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మాగంటి సునీత ప్రజలతో కలసి పనిచేసే నిబద్ధత కలిగిన నాయకురాలు అని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీనే ప్రజల భవిష్యత్తు భద్రతకు హామీ ఇచ్చే పార్టీ అని ప్రజలకు తెలిపారు.తెలంగాణలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ద్వారా సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు.ప్రజలందరూ కారు గుర్తుకే ఓటు వేసి తెలంగాణ అభివృద్ధి చక్రం తిరగడానికి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటీసీ పెద్దింటి బుచ్చిరెడ్డి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్,మున్సిపల్ అధ్యక్షులు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి మునుగోడు నియోజకవర్గం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న నాగార్జున సాగర్ ఎమ్మెల్యే....కుందూరు జైవీర్ రెడ్డి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: నవంబర్:02 నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి యూసుఫ్ గూడ డివిజన్ నందు గడపగడపకు వెళ్లి హస్తం గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేయాలని..కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, చింతల చంద్ర రెడ్డి, ఎడవెల్లి నరేందర్ రెడ్డి, మజాహార్ మొయినుద్దీన్, పొదిల కృష్ణ, మదన్ రెడ్డి, రావుల శ్రీనివాస్, గౌస్, రాజేందర్ రెడ్డి, జగన్,భానుచందర్ రెడ్డి, నకిరేకంటి సైదులు మాదిగ, అమరేందర్ రెడ్డి, రంజిత్, సింగారపు నాగేష్, పోలే మధు, అంజి,విగ్నేష్, లింగారెడ్డి, రజిని తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావు అన్న గారిని పరామర్శించిన



బి ఆర్ ఎస్ విరాష్ట్ర నాయకులు మరియు జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి నవంబర్ 2 (ప్రజా గొంతుక) ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు గారి తండ్రి తన్నీరు సత్యనారాయణ గారు అనారోగ్యంతో మృతి చెందిన నేపథ్యంలో హైదరాబాద్ కోకాపేటలోని క్రిన్స్ విల్లా లోని ఆయన నివాసానికి వెళ్లి బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు పరుశరాముడు, దిలీ ప్ రెడ్డి, శిశుపాల్ లతో కలిసి పరామర్శిం చడం జరిగింది.తన్నీరు సత్యనారాయణ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవం తుడిని ప్రార్థించారు.

# విద్యుత్ సమస్యలు తెలపండి

ప్రజాగొంతుక (పాపన్నపేట, నవంబర్ 2)

పాపన్నపేట్ సబ్ డివిజన్ ఆఫీస్ లో 3 వ తేదీన విద్యుత్ వినియోగదారుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు పాపన్నపేట్ ఏడిఈ మోహన్ బాబు తెలిపారు. ఈసందర్భంగా సబ్ డివిజన్ పరిధిలో ఉన్న 5 మండలాల్లో విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే పాపన్నపేట్ సబ్ డివిజన్ కార్యాలయానికి వచ్చి అధికారుల దృష్టికీ సమస్యలు తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని ఆయన వినియోగదారులకు సూచించారు .



# అగ్నిమాపక సిబ్బందిని అభినందించిన ప్రజల

జగిత్యాల జిల్లా నవంబర్ 2 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం మోహన్ రావు పేటలో ఆదివారం పెట్రోల్ బంకు సమీపంలో మహేంద్ర బుల్లోరా వాహనం ఉల్లిగడ్డల లోడుతో నిజామాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తూ పెట్రోల్ బంక్ లో ఆపి రెస్ట్ తీసుకుండగా ఒక్కసారిగా ఇంజన్ నుంచి మంటలు రావడం గమనించి వెంటనే జగిత్యాల అగ్నిపక కేంద్రంకు సమాచారం అందించగా వారు స్పందించి అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని కెమికల్ ఫోమ్ తో మంటలని అదుపులోకి తీసుకొచ్చి పెద్ద ప్రమాదం నుంచి తప్పించినారు. వాహనం పూర్తిగా కాలిపోగా దాదాపు 5 లక్షల వరకు నష్టం జరిగిందని చెప్పారు. ఈ అగ్ని ప్రమాదం లో పెట్రోల్ బంకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా అగ్నిమాపక సిబ్బంది చాకచక్యంగా కాపాడినారని పెట్రోల్ బంక్ యజమాని, ప్రజలు అగ్నిమాపక సిబ్బందిని అభినందించినారు. ఇందులో జగిత్యాల ఎస్ ఎఫ్ ఓ ఏ కృష్ణకాంత్, ఏ ఎల్ ఎఫ్ ఎఫ్ ఏ. మల్లేశం, ఎఫ్ ఎఫ్ టి బి. ప్రణయ్ కుమార్, ఫైర్ ఫైటర్స్ పి సంతోష్, ఎం. కార్తీక్, వి. గంగేష్ , ఎండీ. రఫిక్ సిబ్బంది పాల్గొన్నారు




## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చౌటుప్పల్: (ప్రజా గొంతుక న్యూస్) చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో చౌటుప్పల్ మండల గ్రామాల ప్రజలకు కోమటిరెడ్డిబిసుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచితబికంటిబివైద్యబిశిబిరన్ని ప్రారంభించిన మునుగోడు శాసనబిసభ్యులుకోమటిరెడ్డిబిరాజగోపాల్బిరెడ్డి ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ మునుగోడు ఎన్నికల ఇంచార్జ్ పబ్బుబిరాజుగౌడ్ మరియు మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాజీ జెడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి మాజీ ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేన రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్ మరియు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు మరియు మండల,పట్టణ నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రజలను ఆర్థికంగా ఆదుకుంటా...

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ,పోచన్నపేట గ్రామంలో ప్రజలను ఆపదలోఆదుకుంటానని, ఏ కష్టం వచ్చిన ముందు ఉంటానని కాంగ్రెస్ పార్టీ నాయకులు పోతుల రాములు యాదవ్ అన్నారు.బచ్చన్నపేట మండలం,పోచన్నపేట గ్రామానికి చెందిన బడికే సిద్ది మల్లయ్య కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగినది. ఈ వార్త తెలుసుకున్న సామాజికవేత్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతుల రాముల యాదవ్ వారి కుటుంబాని పరామర్శించి నేనున్నానని మనోధైర్యాన్ని నింపి ఆపదలో ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చి,5000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందించారు. ఈ సందర్భంగా వారి కొడుకు: బడికే బాలరాజు, సిద్ది మల్లయ్య సతీమణి బడికే లక్ష్మి, వీరి వెంట గ్రామస్తులు కుమ్మరి సత్యనారాయణ, బుడిగె రామచంద్రం, దత్రపులాజర్, కోక్కల కొండ లింగయ్య, మేకల కృష్ణారెడ్డి, శ్రీపతి అనిల్ కుమార్, బడికే కిష్టయ్య, జూకంటి మల్లేష్, తుప్పతి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.



# దమ్ముంటే రండి, చర్చకు సిద్ధం

## భూముల వివాదంపై ఎమ్మెల్యే గాంధీ సంచలన సవాల్....




శేరిలింగంపల్లి ప్రతినిది, నవంబర్ 02 (ప్రజాగొంతుక) : ప్రభుత్వ భూముల కబ్జాలపై హైడ్రా (%న్ణ=ూా%) చేపడుతున్న కూల్చివేతలను తాను స్వాగతిస్తున్నానని, అయితే ప్రైవేటు భూములపై దాడులు, రాళ్లు కొట్టడం ఎంతవరకు సమంజసమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ బీఆర్ఎస్ శాసనసభ్యులను, మాజీ స్పీకర్ను, మాజీ మంత్రిని నిలదీశారు. తన భూముల వ్యవహారంపై వస్తున్న ఆరోపణలకు వివరణ ఇస్తూనే, ప్రత్యర్థులపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

‘11 ఎకరాలు వాస్తవం: 1991 నుంచే మా సొంతం’తనపై కొందరు ఎమ్మెల్యేలు చేస్తున్న ఆరోపణల్లో ముఖ్య అంశమైన 11 ఎకరాల కొనుగోలుపై గాంధీ స్పష్టత ఇచ్చారు. “నేను రాజకీయాల్లోకి వచ్చాక ఎటువంటి భూములు కొనలేదు. ఆ 11 ఎకరాలు కొన్న మాట వాస్తవమే, కానీ అది నేను ఒక్కడినే కొన్నది కాదు. మేము తొమ్మిది మంది కుటుంబ సభ్యులు, మాజీ కార్పొరేటర్ శోభనాద్రి, నిజామాబాద్ సభ్యులు కలిసి అరెకరం, అరెకరం చొప్పున 1991లోనే కొనుగోలు చేశాం” అని వివరించారు. నిర్దిష్ట ఆధారాలు: 1991 నాటి పైసల్ పట్టీ, పహానీ, రిజిస్టర్ డాక్యుమెంట్లు, మోటివేషన్, నక్ష వంటి అన్ని లింక్ డాక్యుమెంట్లు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. కోర్టు తీర్పు: 2008లోనే కొందరు తమ భూమి %ాఖీజ%దని కోర్టుకు వెళ్లగా, రెవెన్యూ అధికారులు హైకోర్టుకు తమది ‘ప్రైవేటు భూమి’ అని అఫిడవిట్ సమర్పించారని, 2010లో తీర్పు కూడా వచ్చిందని ఆయన వెల్లడించారు.అబద్ధపు ఆరోపణలు, కేటీఆర్ ప్రస్తావనకొంతమంది తెలిసి తెలియక కొద్దిమంది అమాయకులను తప్పుదారి పట్టించి, ఒకటికి పదిసార్లు అబద్ధాలు చెప్పడం మూలంగా దానిని నిజమని నమ్మిస్తున్నారు. 11 ఎకరాల గాంధీ అని కొందరు శాసనసభ్యులు ఓర్వలేక కేటీఆర్కు చెప్పడం మూలంగా ఆయన కూడా అదే మాట్లాడడం జరిగింది. అది తప్పు” అని గాంధీ అసంతృప్తి వ్యక్తం చేశారు. గతంలోనూ, 2014, 2018, 2024 ఎన్నికల సమయంలో కూడా తాను ఈ ఆస్తుల వివరాలను ఎన్నికల అఫిడవిట్లో దాఖలు చేశానన్నారు. “వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే అభినందిస్తాం, స్వాగతిస్తాం” అని పేర్కొన్నారు.నీ సంపద ఎట్లా వచ్చింది? 1000 కోట్లకు ఎలా ఎదిగావు?’తనపై ఆరోపణలు చేస్తున్న ఎమ్మెల్యేను ఉద్దేశిస్తూ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. “జగద్గిరిగుట్ట నుంచి స్లిప్పర్స్ వేసుకుని మీసాల వీరప్పన్ మాదిరిగా నడిచిన నువ్వు, ఈరోజు 1000 కోట్లకు పైగా ఎలా ఎదిగావు? ఏ వ్యాపారం చేసి ఆ సంపద సంపాదించావో చెప్పాలి” అని నిలదీశారు. భారీ ఆరోపణలు: ఐడీపీఎల్ ల్యాండ్ను కబ్జా చేసి సంపాదించారా? 166/6 సర్వే నెంబర్లో ఎకరం ఎక్కువ కలుపుకుని స్కూలు కట్టుకోవడం వాస్తవం కాదా?పన్నుల ఎగవేత: ప్రభుత్వం 30 లక్షల టాక్స్ విధించగా, కేవలం 7 లక్షలు మాత్రమే కడుతూ ప్రభుత్వానికి రావాల్సిన టాక్స్ను ఎగ్గొట్టలేదా? అని ప్రశ్నించారు. రాజకీయ సవాల్: ‘సీబీఐ విచారణకు రెడీ, నీకు దమ్ముందా?’“నా విషయంలో ఇంత క్లారిటీగా ఉన్నప్పుడు నా మీద బురద జల్లడం సమంజసమా?” అని ప్రశ్నించిన గాంధీ, బహిరంగ చర్చకు సవాల్ విసిరారు. “మీకు దమ్ము ధైర్యం ఉంటే రండి. మీడియా సమక్షంలో బహిరంగంగా మీకు తెలిసిన వారిని తీసుకొని రండి. చర్చకు పెడదాం.” అన్ని డాక్యుమెంట్లతో తాను ఎక్కడికి రమ్మన్నా వచ్చి ప్రదర్శనకు పెడతానని ఛాలెంజ్ చేశారు. నిఘా సంస్థల విచారణకు డిమాండ్: “2014 నుండి 2024 దాకా ఏ శాసనసభ్యుడు ఎంత అక్రమాస్తులు సంపాదించాడో సీబీఐ, ఈడీ, హోంమినిస్టర్కు, మోదీకి దర్యాప్తు సంస్థలకు అప్పజెప్పడానికి నేను రెడీగా ఉన్నాను. నువ్వు రెడీగా ఉన్నావా? నీకు దమ్ముందా?” అని పక్క నియోజకవర్గ ఎమ్మెల్యేకు ఆగ్రహంగా ఛాలెంజ్ విసిరారు.పేదల పొట్ట కొట్టడానికి కారకులు ఎవరు?హైడ్రా చర్యలు బాగున్నా, పేద ప్రజల పొట్ట కొట్టడాన్ని తాను ఖండిస్తున్నానన్న గాంధీ, దీనికి కారకులు ఎవరు అని ప్రశ్నించారు. “ఆ పేద ప్రజలకు భూములు ఎవరమ్మారు? ఆ పేద ప్రజలను మోసం చేసింది ఎవరు? పెద్దాయన (మాజీ స్పీకర్), మంత్రిగా పనిచేసిన వారు నిజాయితీగా ఆలోచించి మోసం చేసిన వారిని వదిలిపెట్టి, ఇటువంటి కార్యక్రమాలు చేయడం మంచిది కాదు” అని హితవు పలికారు.త్వరలో సంచలనం: కూకట్పల్లి సర్వే నెంబర్ 90, ఐడిపిఎల్ భూములు, బోరంపేట, బాచుపల్లి ప్రాంతాలలో జరిగిన కబ్జాల బాగోతాన్ని అన్ని ఆధారాలతో త్వరలో ప్రెస్ క్లబ్లో బట్టబయలు చేస్తానని గాంధీ హెచ్చరించారు.